


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 02, ఫిబ్రవరి 2026


# ఖమ్మం రణరంగం



- ర్యాలీలతో బిఆర్ఎస్ హంగామా
- కేసీఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
- పోలీసులకు గాయాలు!

2 లో..






**ఖమ్మం, ఫిబ్రవరి 1 ( సూర్య బ్యూరో):** : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై గులాబీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో ఆదివారం ఈ నిరసనలు మరింత ఉగ్రరూపం దాల్చాయి. బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలతో జిల్లా కేంద్రంతో పాటు వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలు యుద్ధభూమిని తలపించాయి. కొత్తగూడెం లో కూడా ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు. ప్రధాన కూడళ్లలో బైక్ ర్యాలీలు, ధర్నాలతో అటు రాజకీయ సెగ, ఇటు ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# ఇంత అరాచకమా?

- ప్రశ్నించిన వారిపై దాడులు!
- చంపేస్తామంటూ బెదిరింపులు!
- పెచ్చుమీరుతున్న ఇసుక మాఫియా ఆగడాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

2 లో..

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల మండలంలో కొందరు ఇసుక కాంట్రాక్టర్ల ఆగడాలు పెచ్చు మీరుతున్నాయి. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై అర్ధరాత్రి వేళ దాడులకు తెగబడుతున్నారు. తమ మాట వినకపోతే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు.



## కాంగ్రెస్ సర్కార్ వ్యవహార తీరుపై
# బిఆర్ఎస్ ఆగ్రహం



- మాజీ సీఎం పై సెట్ విచారణకు నిరసన
- ఎంపీ వద్దిరాజు నేతృత్వంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులు
- ఫోన్ టాపింగ్ అనేది ప్రభుత్వ పాలనలో అంతర్భాగమే
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

2 లో..

## నాయకపోడు మాస్క్‌లకు
# రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

-నిరుద్యోగ యువతకు గురు,శిష్య హస్తశిల్ప శిక్షణ
-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**ములకలపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకపోడు మాస్క్‌ల తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం సందర్శించారు.

# "తెలంగాణపై వివక్ష.. పేదలపై కక్ష!"

- అంకెల గారడీ బడ్జెట్
- బడ్జెట్ పై ఖమ్మం జిల్లా నేతల మండిపాటు



నున్న నాగేశ్వరరావు
సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి



భాగం హేమంతరావు
సిపిఐ జాతీయ సమితి సభ్యులు



నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



నాగండ్ల దీపక్ చౌదరి
కాంగ్రెస్ నగర అధ్యక్షులు



7 లో..

## కలసి వస్తే...
# కలుపుకుపోతాం..

- పొత్తుల వ్యవహారం అధిష్టానం చూసుకుంటుంది
- రెబల్స్ పోటీ నుంచి తప్పుకోవాల్సిందే ...
- గెలుపే మా లక్ష్యం
- బిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పాలి
- సమన్వయంతో పని చేస్తాం
- అన్ని మున్సిపాలిటీలు మావే ..
- మీడియా సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ

7 లో..



# ఖమ్మం రణరంగం...



ఖమ్మం ఇల్లందు క్రాస్ రోడ్ లో హైడ్రామా.. సీఐకి గాయాలు

ఖమ్మం నగరంలో భారీ బైక్ ర్యాలీ తర్వాత ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ధర్నాకు దిగారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కార్యకర్తలు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ పెనుగులాటలో ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పింది. దిష్టిబొమ్మపై కార్యకర్తలు ఒక్కసారిగా పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో మంటలు భారీగా ఎగసిపడ్డాయి. ఈ క్రమంలో బందోబస్తులో ఉన్న వన్ టౌన్ సీఐ కరుణాకర్, టూ టౌన్ సీఐ బాలకృష్ణ అక్కడే ఉండడంతో స్వల్పంగా గాయపడ్డారు.

మంటల నేపథ్యంలో తోపులాట జరగడంతో కిందపడిపోయిన సీఐ కరుణాకర్ చేతి మణికట్టు విరిగినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయనకు శరీర భాగాలపై తీవ్ర గాయాలు కావడంతో వెంటనే నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సీఐ



బాలకృష్ణ కూడా ఈ ఘటనలో స్వల్పంగా గాయపడ్డారు.

**రాజకీయ కక్షసాధింపేనా? నేతల ధ్వజం**

ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "తెలంగాణ తెచ్చిన నాయకుడిని అవమానించడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేక సిట్ పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారని, ప్రాణాలను పణంగా పెట్టి స్వరాష్ట్రం సాధించిన కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలు ఆపకపోతే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని వారు హెచ్చరించారు.

**పోలీసుల సీరియస్... ఉద్దేశపూర్వక దాడి?**

ఈ ఘటనపై పోలీస్ శాఖ తీవ్రంగా స్పందించింది. గతంలోనూ వన్ టౌన్ సీఐ కరుణాకర్‌ను టార్గెట్ చేస్తూ పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యలు చేసిన నేపథ్యం ఉందని, నేటి ఘటన "ఉద్దేశపూర్వక దాడి" అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

"కేవలం నిరసన ర్యాలీకి మాత్రమే అనుమతి ఉంది. కానీ నిబంధనలు ఉల్లంఘించి ధర్నా చేయడం, పెట్రోల్ పోసి పోలీసుల ప్రాణాలకు ముప్పు కలిగించడం చట్టరీత్యా నేరం. విధులకు ఆటంకం కలిగించినందుకు,




దాడికి పాల్పడినందుకు మాజీ మంత్రితో సహా పలువురు నేతలపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నాం." అని పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి.

ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతండా సహా జిల్లావ్యాప్తంగా ఉద్రిక్తత కొనసాగుతోంది. ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీఐ కరుణాకర్‌ను పలువురు ఉన్నతాధికారులు పరామర్శించారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించారు.

**నాగరాజు అరెస్ట్**

కాగా ఖమ్మం నగర అధ్యక్షులు నాగరాజును పోలీసులు అరెస్ట్ చేసి, టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ నేతలతో పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. నాగరాజును విడుదల చేయాలని పోలీసులను కోరారు. స్టేషన్ ముందు ఆందోళన కూడా చేశారు.

# ఇంత అరాచకమా???

మండల పరిధిలోని తేగడ గ్రామంలో శనివారం మధ్యాహ్నం సర్పంచ్, గ్రామస్తులు కలిసి ఇసుక లారీలను అడ్డుకున్నారు. దీంతో ఇసుక రీచ్ నిర్వహిస్తున్న వీరభద్ర సొసైటీ సభ్యులు ఆగ్రహించి లారీలను ఆపిన గ్రామస్తులతో వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలోనే కట్టను కూల్చి రోడ్డు వేయడం వల్ల గ్రామానికి ప్రమాదమని గ్రామానికి చెందిన చిరిగిడి నరేష్ చెబుతుండగా అతడిపై సొసైటీ సభ్యులు,మరి కొంతమంది వ్యక్తులు దాడి చేసారు. ఈ విషయమై చర్ల పోలీస్ స్టేషన్ లో నరేష్ ఫిర్యాదు చేసాడు. ఇంతవరకూ బాగానే ఉన్నప్పటికీ ఈ వ్యవహారం ఇసుక కాంట్రాక్టర్లకు కంటగింపుగా మారడంతో ప్రశ్నించిన యువకుడు నరేష్ పై ఇసుక కాంట్రాక్టర్ గా చెప్పుకుంటున్న వ్యక్తి, అతడి అనుచరులు అర్ధరాత్రి వేళ దాడికి తెగబడి చంపేస్తామని బెదిరించారని తెలుపుతున్న వీడియో ఆదివారం మండలంలోని సోషల్ మీడియా గ్రూపుల్లో హల్ చల్ అయింది. కేశవాపురానికి చెందిన ఒక వ్యక్తి, అతడి అనుచరులు అర్ధరాత్రి వేళ ఒంటిగంట సమయంలో తన ఇంటి మీదకు వచ్చి తనపై దాడి చేసారని, సొసైటీ సభ్యులపై తాను పెట్టిన కేసు వాపసు తీసుకోవాలని బెదిరించారని లేదంటే చంపేస్తామని గొంతు నులిమారని బాధితుడు నరేష్ వాపోయాడు. ఎమ్మెల్యే,ఎంపిల అండ ఉన్నదని పోలీసులకు ఫిర్యాదు చేసినా ఏమీ జరగదని ఇసుక కాంట్రాక్టర్ అన్నాడని నరేష్ తెలిపాడు. అర్ధరాత్రి తనపై దాడి చేసిన వ్యక్తుల నుండి తనకు ప్రాణహాని ఉన్నందున తనను కాపాడాలని



వేడుకున్నాడు.

**-పెచ్చుమీరుతున్న ఇసుక మాఫియా ఆగడాలు**

ఇసుక రీచ్ లలో రోడ్లు వేసేందుకు కాంట్రాక్టర్లు అక్రమ మార్గంలో గ్రావెల్ తవ్వకాలకు పాల్పడుతున్నారు. అర్ధరాత్రి వేళ భారీ యంత్రాలను ఉపయోగించి ప్రభుత్వ భూముల్లోని గ్రావెల్ దోచుకుంటున్నా స్థానిక రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇసుక డంపింగ్ యార్డుకు ప్రైవేటు వ్యక్తుల స్థలాన్ని లీజుకు తీసుకుని ఆ భూమిని తిరిగి వారికే అప్పగించి గోదావరి కరకట్టను డంపింగ్ యార్డ్ గా వాడుకుంటుంటే నీటిపారుదలశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇవన్నీ కాకుండా ఇసుక కాంట్రాక్టర్ లు తమ స్వలాభం కోసం గ్రామాలలో గిరిజనులను వర్గాలుగా చేసి వారి మధ్య చిచ్చు పెడుతున్నారు. ఈ కారణం వల్ల ఆయా గ్రామాలలో శాంతి భద్రతలు కరువు అవుతున్నాయి.

**-ఆరోపణలు చేసిన వ్యక్తే అఘాయిత్యానికి పాల్పడ్డాడా?**

తనకు ప్రాణహాని ఉందని గతంలో ప్రెస్ మీట్ పెట్టి మండలంలోని ప్రముఖులతో పాటు ఎమ్మెల్యే అనుచరుడిపై కూడా ఆరోపణలు చేసిన వ్యక్తి ఇప్పుడు తేగడ గ్రామానికి చెందిన ఒక సామాన్యుడు నరేష్ పై దాడికి పాల్పడడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇసుక రీచ్ ల పేరుతో తనది కాని విషయాల్లో తలదూర్చి ఇప్పటికే పలు గ్రామాల్లో గిరిజనుల మధ్య గొడవలకు తెరవెనుక సూత్రధారిగా ఉంటూ తన స్వలాభం కోసం గ్రామాలలో సదరు వ్యక్తి చిచ్చు పెడుతున్నాడనే చర్చ ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు స్పందించి ఇసుక ర్యాంపుల పేరుతో పచ్చని పల్లెల్లో జరుగుతున్న గొడవలకు కారకులైన వారిపై చర్యలు తీసుకొని ఇసుక రీచ్ లు సజావుగా నిర్వహించేలా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నాయకపోడు మాస్క్‌లకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

ఈ సందర్భంగా యూనిట్‌లో తయారవుతున్న నాయకపోడు మాస్క్‌ల తయారీ ప్రక్రియను పరిశీలించి, కళాకారులతో పరస్పరంగా మాట్లాడి వారి అనుభవాలు, సమస్యలు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదారం గ్రామంలో తయారవుతున్న నాయకపోడు మాస్క్‌లు నాయకపోడు సంస్కృతి, సంప్రదాయ కళలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. ఈ సంప్రదాయ హస్తకళను పరిరక్షిస్తూ మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు, మండలంలో ఉన్న నాయకపోడు నిరుద్యోగ యువతీ--యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో "గురు--శిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం"ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమవుతుందని, తొలి దశలో 30 మంది నాయకపోడు నిరుద్యోగ యువతీ, యువకులతో రెండు నెలలపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే ప్రతి శిక్షణార్థికి రోజుకు రూ.300/- చొప్పున స్కాలర్‌షిప్ అందజేయబడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో సంప్రదాయ నాయకపోడు మాస్క్ తయారీతో పాటు నాణ్యత మెరుగుదల, ఆధునిక డిజైన్‌లు, మార్కెటింగ్ అంశాలపై కూడా ప్రాయోగిక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణార్థులు స్వయం ఉపాధి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ హస్తకళలకు మార్కెట్ అవకాశాలు పెంచడంతో పాటు స్థానిక యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఆర్‌డీఏ నుంచి ఏపీఎం ఆర్. ఉపేందర్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్ శిక్షణను అందిస్తారని, గురు,శిష్య విధానంలో ప్రాయోగికంగా నైపుణ్యాలు నేర్పిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్, డీఆర్‌డీఏ ఏపీఎం రామ్ కుమార్, సీసీ ఉపేందర్, మాస్క్ తయారీ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ వ్యవహార తీరుపై బిఆర్ఎస్ ఆగ్రహం

కొత్తగూడెం సూర్య,(మేజర్ న్యూస్)- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆదివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులకే భారీ నిరసన ర్యాలీ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తప్పిదాలు, అక్రమాలు బయటకు వచ్చినప్పుడల్లా ప్రజల దృష్టిని పక్కకు మళ్లించేందుకు ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై "సిట్"ప్రయోగిస్తున్నారని బిఆర్ఎస్ శ్రేణులు వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ ఎంపీ రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గణేష్ టెంపుల్, సూపర్ బజార్, రైల్వేస్టేషన్, బస్టాండ్, పోస్టాఫీసు సెంటర్,జీవీ మాల్, విద్యానగర్ మీదుగా చుంచుపల్లి పాన్ మహల్ వరకు కొనసాగింది. తొలుత బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత ర్యాలీ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ చేరుకుంది. మాజీ మంత్రి వనమావెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవ, బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, మాజీ ఎంపీపీ శాంతి నాయక్,కనకేష్ పటేల్,రాజు గౌడ్,నవతన్ తదితరులతో కలిసి వందలాది మంది కార్యకర్తలు గులాబీ జెండాలు చేతబట్టి , నల్ల కండువాలు ధరించి కార్లు,ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు కేసీఆర్,ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణుల పట్ల రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై నిప్పులు చెలరేగారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోయాయంటూ,ఈ-ఫార్ములా కారు రేసింగులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులను విచారణ చేసి ఇబ్బందులు పెట్టడాన్ని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ప్రభుత్వ పాలనలో అంతర్భాగం అని, భద్రతకు సంబంధించిన అంతర్గత అంశమని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా కొనసాగుతుంటాయని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించడం, మునిసిపాలిటీల్లో కూడా భంగపాటు తప్పదేమేనన్న భయంతో రేవంత్ రెడ్డి "డైవర్షన్ పాలిటిక్స్"ఆడుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు పాలన చేతగాక తమ అసమర్ధను కప్పిపుచ్చుకునేందుకు సిట్ పేరిట అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. ప్రజలు చాలా తెలివైన వారని, కాంగ్రెస్ సర్కార్ తీరును నిశితంగా గమనిస్తున్నారని ఈ మునిసిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చి అధికార పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమా వ్యక్తం చేసారు. ఈ నిరసన ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, కేసీఆర్,బీఆర్ఎస్ కు అనుకూలంగా గులాబీ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# కెసిఆర్ పై సిట్ విచారణను నిరసిస్తూ ఇల్లందు బిఆర్ఎస్ శ్రేణుల నిరసన ర్యాలీ



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై సిట్ విచారణ ను నిరసిస్తూ ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జె కె కాలనీ లోని టిఆర్ఎస్ కార్యాలయం నుండి బయలుదేరిన ర్యాలీ కరెంట్ ఆఫీస్ సెంటర్ మీదుగా తిరిగి జెకె చేరుకుంది. ర్యాలీలో కెసిఆర్ పై సిట్ విచారణ సిగ్గుచేటని, టిఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి ఆర్జెడి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బీఆర్ఎస్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ప్రతి ఎన్నికల్లో ముందుగానే టిఆర్ఎస్ నాయకులపై ఏదో ఒక అబాండం మోపి ప్రజలను తప్పు త్రోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలు పరచకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఎండి జబ్బార్, శీలం రమేష్,మాజీ ఏఎంసీ చైర్మన్ హర్సింగ్ నాయక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక



సంఘం నాయకులు ఎస్ రంగనాథ్, ఇల్లందు ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు దేవలాల్, సిలివేరి సత్యనారాయణ, ఎలమద్ది రవి, బేతపూడి సొసైటీ మాజీ చైర్మన్ సురేందర్రావు, దల్ సింగ్, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, తోట లలిత శారద, ధనలక్ష్మి, నారాయణమ్మ, పద్మ, పట్టణ నాయకులు పరుచూరి, అబ్దుల్ నబీ, రాజేష్, లాల్ సింగ్, హరి ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

---

# రైతులకు అందుబాటులో యూరియా బుకింగ్ యాప్..

**–వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం యూరియా బుకింగ్ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ యాప్ వివరాలు ఆయన తెలియజేస్తూ రైతులు, పౌరులు తమ మొబైల్ నెంబర్ ఉపయోగించి యూరియా బుకింగ్ అప్లికేషన్ ను సులువుగా లాగిన్ చేసుకోవచ్చని తెలిపారు. యూరియా బుకింగ్ ను పూర్తి చేయడానికి భూమి పట్టాగలిగిన యజమానులు పోడు పట్టాదారులు, నాన్ పట్టా, ఎస్ఓఎస్ రైతులు కౌలుదారులు అర్హులని తెలిపారు. ఈ క్రమంలోనే రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చని అన్నారు బుకింగ్ విజయవంతమైన తర్వాత రిఫరెన్స్ కోసం




ఒక ప్రత్యేకమైన ఐడి రూపొందించబడుతుందని మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులు సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుందన్నారు. ఈ దిశలోనే యూరియా పంపిణీ సమర్థవంతంగా నిర్వహించడానికి సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్ లు నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా విభజించబడ్డాయని ఆయన తెలిపారు. జీరో నుండి ఒక ఎకరం వరకు సెల్ఫ్.. ఒకటి నుండి ఐదు ఎకరాల వరకు రెండు సెల్ఫ్ మధ్య 15 రోజులు వ్యవధి.. ఐదు నుండి 20 ఎకరాల వరకు 15 రోజులు వ్యవధి.. 20 ఎకరాల కంటే ఎక్కువ నాలుగు సెల్ఫ్, 2 సెల్ఫ్ ల వ్యవధి 15 రోజులు అంతేకాకుండా జిల్లాలోని ఏ ప్రాంతం పరపతి సంఘం నుండి అయినా బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసుకోవచ్చు అని తెలిపారు. ఎకరానికి మూడు బ్యాగులు నిర్ణయించినట్లయితే వేరువేరు రిటైల్ర ర నుండి మూడు బ్యాగులు కొనుగోలు చేసుకోవచ్చునని వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి రైతులకు తెలిపారు.

---

# చంద్రబాబు పై అంబటి అనుచిత వ్యాఖ్యలకు తెదేపా నిరసన



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైయస్సార్ సిపి నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను జూలూరుపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గం నాయకులు ఆరెం రామయ్య మాట్లాడుతూ సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉంటూ ఆంధ్రప్రదేశ్ కు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు పై ఏమాత్రం విషయపరిజ్ఞానం లేని అంబటి రాంబాబు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం కొరకు చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అంబటి రాంబాబు తన స్థాయిని మరచి మాట్లాడడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆరెం రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మనుబోలు కోటంరాజు, రొకటి నరసింహారావు, కొండం వెంకటేశ్వర్లు, పొదిలి రామారావు, ఇంజం ముక్తేశ్వరావు, సాయిన్ని నాగేశ్వరరావు, పెంటికల వీరబాబు చెరుకుమల్లి రామారావు, కాపూరి గోపి, దుద్దుకూరి అశోక్, యల్లంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## మంత్రి పొన్నం ప్రభాకర్ నుండి బీఫాం లను అందుకున్న ఎమ్మెల్యే కోరం



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్) –ఇల్లందు పురపాలక ఎన్నికలలో పోటీ చేయనున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల బీఫాం లను మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దనుండి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా పొన్నంతో కనకయ్య మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపిక పూర్తయిందని, ఎన్నికలలో పార్టీ గెలుపు అవకాశాలపై మంత్రికి వివరణ ఇచ్చారు. అదేవిధంగా ఇల్లందు పురపాలక ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గెలుపు అవకాశాలపై పొన్నం సమిక్ష జరిపి పురపాలక కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న అధ్వర్యంలో భీఫారంలను ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య కు అందజేశారు. ఎమ్మెల్యే వెంట వెంట ఇల్లందు పురపాలకం మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,బయ్యారం మాజీ సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రవీణ్ నాయక్,నాయకులు దుదా అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు జిఎం కు జిఎల్బికెఎస్ సమ్మె నోటీసు



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని తెలియజేస్తూ గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎల్ బికెఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల శ్రీనివాస్, భయ్యా వరప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్,ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారే తో ప్రచారంలో పాల్గొన్నగద్దల రమేష్



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– అశ్వరావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణని ఆదివారం టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ అశ్వరావుపేట పేరాయిగూడెం 22 వ వార్డ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నార్లపాటి దివాకర్ గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో పాటు టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ పాల్గొని ప్రతి గడపగడపకు విస్తృతంగా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్లపాటి దివాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్ము వెంకట్ రమణరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య జీవితాన్ని మార్చే ఆయుధం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు, ప్రశ్నల రూపకల్పన, సమయ నిర్వహణ, పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలపై వివరంగా బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ. శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్. అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి , బోధన సిబ్బంది తారాచంద్, మోహన్‌రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీ లోకి చేరికలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మండల బిజెపి అధ్యక్షుడు రమేష్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన పలు కాంగ్రెస్ కుటుంబాలు ఆ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరాయి. ఆదివారం కాకర్ల గ్రామంలో జరిగిన సమావేశంలో కృష్ణంశెట్టి గోపాలరావు,పాతర్లపాటి నవీన్,వాసినేని ఉపేంద్ర కుటుంబాలు మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు భూక్యా రమేష్ సమక్షంలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారికి మండల అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు కర్నాటి వీరభద్రం చొరవతో భారతీయ జనతా పార్టీలో చేరికలు జరిగాయని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామాల్లో ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని అందులో భాగంగానే పార్టీలో చేరికలు జరిగాయని మండల అధ్యక్షుడు భూక్య రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామారావు,ఉపాధ్యక్షుడు బాలకిషన్,యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు,గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి, కార్యదర్శి బాబూలాల్, సోషల్ మీడియా కన్వీనర్ చరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ కార్యకర్తల అరెస్టు



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – అనుమతి లేకుండా ఇల్లందు పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించినందుకు టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) పై సీట్ విచారణ చేపట్టడాన్ని నిరసిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించగా టౌన్ ఎస్ఐ హసీనా టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎండి నబి, నాయకులు సనా రాజేష్ తో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.

# సారె రావాలి... కారే రావాలి

**– 56వ డివిజన్లో ఇంటింటి ప్రచారం చేసిన బిఆర్ ఎస్ అభ్యర్థి రజిత**



కొత్తగూడెం సూర్య,( మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 56డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రజిత బండారి ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలోని ఏ ఇంటికి వెళ్లిన బిఆర్ఎస్ అభ్యర్థికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభ్యర్థి రజిత, ఆమె భర్త, మాజీ కౌన్సిలర్ బండారు రుగ్మంగాధర్ లు మాట్లాడుతూ అమలు గాని హామీలతో ప్రజలను రెండున్నర సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అయితే గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దంటూ పిలుపునిచ్చారు. అయితే మరోసారి మోసపోకండి కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగురు వేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ రుక్మంగాధర్ బండారి, రాజు, తిరుపతి, మనోజ్, భాస్కర్,సృజన, తథతిరలు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను సిట్ విచారణకు పిలవడం హేయమైన చర్య

**–బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల అక్రమ అరెస్ట్**

**– కొట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ**

లక్ష్మీదేవిపల్లి సూర్య, (మేజర్ న్యూస్)– బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ను సిట్ విచారణ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రపతి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన లక్ష్మీదేవి పల్లిలో ఆ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహిస్తున్న నే సమయంలో పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేయడం సరైనది కాదని ఆ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు తాము ర్యాలీ నిర్వహిస్తుండగా పోలీసులు అడ్డుకోవడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు పాషా, ప్రశాంతినగర్ ఉపసర్పంచ్ ఎర్రబడి శ్రీను, మాజీ సర్పంచులు కోరమ్ చంద్రశేఖర్, తాడూరి రజాక్, బి ఆర్ఎస్ నాయకులు పొదిలి వెంకటాచలం (చిన్న), తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డి ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలి

**–జిల్లా మైనారిటీ చైర్మన్ మహమ్మద్ ఖాన్**




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒక వీధి రౌడీ వలె మాట్లాడటం సిగ్గు చేటు అని జిల్లా మైనారిటీ చైర్మన్ మహమ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం మండలం విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్ వద్ద హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ వీణవంక లో సమ్మక్క సారలక్క జాతర సందర్భంగా పోలీసులు, కుటుంబ సభ్యులు మాత్రమే వెళ్ళాలి మిగత వారు వెనుకకు తిరిగి వెళ్లి పోవాలి హై కోర్టు ఆదేశాలు ఉన్నాయి అని చెప్పారు. పాడి సుధాకర్ రెడ్డి 1976 నుండి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. వీరే జాతర వంశీకులు కానీ మధ్యలోకి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జాతర జరిగే స్థలం మాది అంటూ, హైకోర్టు లొ కేసు వేసారు. హై కోర్టు పాడి సుధాకీర్ రెడ్డి వంశీకులదే మొత్తం జాతర నిర్వహన అని కోర్టు తీర్పు ఇచ్చింది, గొడవ చేద్దామని కౌశిక్ రెడ్డి జాతరకు, కుటుంబ సభ్యులు, మంది మర్బలం తో జాతరకు వస్తుంటే కోర్టు ఆదేశాలు ఉన్నాయి, మీరు కుటుంబ సభ్యులు మాత్రమే వెళ్ళాలి మిగత్ వారు వద్దు అన్నందుకే డ్యూటీ లో ఉన్న పోలీసులు అధికారులపై తిరుగ పడి ఇష్టం వచ్చినట్లు దురుసుగా మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారి సీపీ అల పై తుర్కోడు అని ముస్లీం ముస్లిం సమాజాని కించ పరిచే విధగా మాట్లాడిన ఎమ్మెల్యే పై కఠినంగా శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనారిటీ చైర్మన్ మహమ్మద్ ఖన్ కోరారు. గతంలో నుండి కౌశిక్ రెడ్డి ది నేర చరిత్ర కోర్టు లొ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేశాడు. ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పిస్తానని 3 కోట్లు తీసుకున్నాడు, కాంగ్రెస్ నుండి తెరాస టికెట్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే గా పోటీ చేసే ఎన్నికల ప్రచారం లొ నాకు ఓటు వేయకపోతే నా కుటుంబ సభ్యులు టుంబ సభ్యులు భార్య, కూతురు నేను ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను మోసం చేసి గెలిచి హుజురాబాద్ ప్రజలను మో సం చేశావు. ఏడాది కింద జిల్లా సమీక్షా సమావేశంలో ఇంచార్జ్ మంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారుల ముందు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ని ఒక వీధి రౌడీ వలె నెట్టి వేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా,కొత్తగూడెం టౌన్ కన్వీనర్ గౌస్ మొయినుద్దీన్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సురేష్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కాజా బాక్స్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫక్రుద్దీన్, ఖలీల్, ఆరిఫ్ ఖాన్, ఖాదర్, తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతుల విస్తృత ప్రచారం

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 బి ఆర్ ఎస్ కుటుంబాలు**
**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మట్ట, మువ్వ**






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపాలిటీలో ఆదివారం 1 వ వార్డు, గుడిపాడు రోడ్ నుండి సత్తుపల్లి మున్సిపాల్ ఎన్నికల ప్రచారం ను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ప్రారంభించినారు. ఈ క్రమంలో 1 వ వార్డు గుడిపాడు రోడ్ నుండి సుమారు 50 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించినారు. ఈ ప్రచారం లో ఎమ్మెల్యే మట్ట మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 1 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మట్టా ప్రసాద్ ని సత్తుపల్లి మున్సిపాల్ ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలిపించాలి అని గుడిపాడు రోడ్ లో ఉదయం ఇంటి, ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి , తుమ్మల ,పొంగులేటి ఆధ్వర్యంలో అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా సత్తుపల్లి మున్సిపాలిటీలో అర్హులు గల ప్రజలందరికీ ఇల్లు అందిస్తామని సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు భారీ విజయం సాధించాలని, ప్రజలందరి ఆశీస్సులతో సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలియజేశారు. సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కెనాల్ ను మట్టితో పూడ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భూమిలేని పేదలందరికీ స్థలాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజలు అందరు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు కోరారు.

# పదోన్నతిపై బదిలీ అవుతున్న భాస్కర్ రావుకు ఘన సన్మానం.!

**- మధిర సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
కొణిజర్ల పీహెచ్సీలో పనిచేస్తూ బనిగండ్లపాడు పిహెచ్సికి ఆరోగ్య విస్తరణ అధికారిగా పదోన్నతి పై బదిలీపై వెళుతున్న ఊటుకూరు భాస్కర రావుని ఆదివారం మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యపై స్పందించే ఏకైక అధికారి భాస్కర రావు అని పేర్కొన్నారు. ఉద్యోగులతో సౌహార్దంగా ప్రవర్తించిన తీరు, ఆయన మంచితనమే ఉన్నతాధికారులను మెప్పించి ఈపదోన్నతిని అందించినదని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో ఊటుకూరి భాస్కరరావు మరెన్నో ఉన్నత హోదాలు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డా. వెంకటేష్, డా. మనోరమ మాట్లాడుతూ భాస్కర రావు ప్రజారోగ్య రంగంలో నిరంతరం అంకితభావంతో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ,నిజాయితీ ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో కీలకంగా నిలుస్తాయని తెలిపారు. భాస్కర రావు ప్రమోషన్ బనిగండ్లపాడు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్ల పోతుల ప్రసాదరావు, చెరుకూరి కృష్ణారావు, రావూరి రాము, జంగా శ్రీనివాస్ రెడ్డి, వెలివేల శ్రీధర్, తూములూరి రాజా, కటకం రాంబాబు, కంచి పోగు ఆదాం, కటికల సీతారామరెడ్డి, గందూరి రాంబాబు,గొల్లపల్లి శ్రీనివాసచారి, కొంక నారాయణ, కోలగాని ప్రసాదు,వేములఆంజనేయులు, బనగండ్లపాటి మూర్తి, లింగంపల్లి అప్పారావు, మునగాల తిరుపతిరెడ్డి,దాచేపల్లి మురళీకృష్ణ వంగవీటి రాజు మార్తా శ్రీనివాసరావు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, షేక్ జానీ, మాచర్ల శ్రీనివాసరావు, వేముల నవీన్, శీలం శ్రీనివాస్ రెడ్డి, బజాజ్ సాంబిరెడ్డి సుకూర్ శాఖమూడి బ్రహ్మయ్య మేకల ఉపేంద్ర కస్తాల సతీష్ ఏలూరి దుర్గాప్రసాద్, కొల్లి నరసింహారావు ఈనాడు మురళి ఎలమందరావు అంకమ్మరావు ఫైర్ కొత్తూరు నరసింహారావు వై నాగేశ్వరరావు, ఒట్టే సైదులు, గోపిరెడ్డి, లింగాల శ్రీనివాసరావు, చల్లా సత్యనారాయణ, ఎల్ఐసి కృష్ణారెడ్డి, చిలుకూరు సత్యనారాయణ, నైసీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలే మా గెలుపుకు నాంది

**- శ్రీమతి మహమ్మద్ రిహన బేగం కమల్ పాషా.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల వేళ రాజకీయ సందడి నెలకొంది. మున్సిపాలిటీలోని 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ రిహన బేగం కమల్ పాషా ఆదివారం విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇంటింటికి తిరిగి ఓట్ల అభ్యర్థన ?వార్డులోని ప్రతి గల్లీలో, ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకున్న అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో వార్డు పరిసరాలు మారుమోగాయి.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఐ అభ్యర్థులను గెలిపించండి..

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ప్రజా సమస్యల పరిష్కా రం కోసం నిరంతరం అన్నివేళలా పనిచేస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు . సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేస్తున్న షేక్ ఖాసింబి యొక్క విజయని కాంక్షిస్తూ ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా సింగరేణి బ్లాస్టింగ్ సమస్యల పైన పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించాలని రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని రానున్న కాలంలో ప్రజా సమస్యలపై మరింత బలమైన పోరాట నిర్వహించడానికి మున్సిపాలి టీకి సిపిఐ అభ్యర్థుల్ని పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు . అదేవిధంగా 14వ వార్డులో సిపిఐ పార్టీ అభ్యర్థిగా తడికమళ్ళ యోబు పోటీ చేస్తున్నారని 14 వ వార్డులో కూడా యోబు ను గెలిపించడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే అవకాశాన్ని కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ 11వ వార్డ్ అభ్యర్థి షేక్ కాసింది 14 వ అభ్యర్థి తడికమల యోబు సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు షేక్ రహంతుల్లా షేక్ కొదన్ సాహెబ్ ఎస్ కే సైదులు షేక్ హుస్సేన్ బి ఎస్కె మేరా ఎస్ కే నసీమా ఎస్కె సైదాబీ ఎస్కే మైబు పాల్గొన్నారు.

# రక్తదాతలను పండ్లు అందుస్తున్న సర్పంచ్ .... వరలక్ష్మి

**-యువత రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి.. రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టే.. సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు**
**-ఉసిరికాయలపల్లి గ్రామంలో రక్తదానం శిబిరం..**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 1 సింగరేణి మండలం' 'యువత రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి.. రక్తదా నం చేస్తే ప్రాణదానం చేసినట్టే" ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో రక్తదాన శిబిరం సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రక్తం కావాల్సిన వ్యక్తి ఆపదలో ఉన్న వారికి రక్తం ఇవ్వటం ద్వారా ప్రాణాలు కాపాడిన వారు అవుతారని సింగరేణి మండలం,ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు అన్నారు. ఆదివారం,ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో తలసేమియావ్యాధి గ్రస్తులకు సర్పంచ్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ..తలసేమియా వ్యాధి గ్రస్తులకు నిత్యం రక్తం ఎక్కించటం అవసరమన్నారు. వారికి యువత ఆరోగ్యవంతులైన వారు రక్తం దానం చేయటం ద్వారా వ్యాధిగ్రస్తుల జీవితాన్ని పెంచి ప్రాణదాతలు.. వారి ప్రాణాలను కాపాడుతారు అన్నారు. ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీలో అభివద్ధితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రజల అభీష్టం మేరకు ప్రజారంజక పాలన అందిస్తామన్నారు.

# పార్టీ సిద్ధాంతాలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి

**- మధిర మున్సిపాలిటీ పీఠాన్ని డిప్యూటీ సీఎంకు గిఫ్టుగా ఇద్దాం.....**

**- అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి మున్సిపల్ ఎన్నికల జిల్లా ఇన్చార్జి కొండా సురేఖ**

**మధిర సూర్య (మేజర్ న్యూస్)**





పార్టీ సిద్ధాంతాలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని మధిర మున్సిపాలిటీ పీఠాన్ని గెలిపించుకొని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బహుమతిగా ఇద్దామని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి మున్సిపల్ ఎన్నికల జిల్లా ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఆదివారం మధిర రెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ అభ్యర్థులు, ఇన్చార్జిలతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి ఒక్కరు పని చేయాలి అప్పుడే విజయం సాధించవచ్చునన్నారు . మధిర మున్సిపాలిటీ 22 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నాం, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా విజయకేతనం ఎగరవేయాలని అప్పుడే గ్రామాలు మున్సిపాలిటీలు నగరాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

**టికెట్లు రాని వాళ్ళు నిరాశ చెందవద్దు..**

పార్టీలో దీర్ఘకాలంగా పనిచేస్తూ కష్ట కాలం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం అన్ని రకాలుగా కష్టపడ్డా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుందని ఎవరికి మొండి చేయి చూపించదని రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పగలు రాత్రి అనకుండా కష్టపడాలన్నారు. ప్రతి వార్డుకి ఐదుగురు చొప్పున కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు వేయడం జరిగిందని. వార్డు లో గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి కే కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సిపాలిటీ అభివృద్ధికి నూతన ఊపిరినిస్తుందని. ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొచ్చే అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. టికెట్లు రాని వాళ్ళు నిరాశ చెందవద్దని భవిష్యత్తులో వాళ్లకి పార్టీ మంచి ప్రాతినిధ్యం కల్పిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.

బీ ఫామ్స్ ఇచ్చిన తర్వాత మిగిలిన అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవాలని. పార్టీకి అనుగుణంగా పనిచేయాలని రెబల్ గా పోటీలో నిలిస్తే మనకే నష్టం వస్తుంది అని అన్నారు.

**ప్రతి ఒక్కరు కూడా కలిసిమెలిసి పని చేయాలి..**

మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులు మాత్రం అధికారంలో ఐదు సంవత్సరంలో ఉంటారు. రెండు సంవత్సరాలలో రాబొయ్యే అసెంబ్లీ ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన వారు కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది. అందుకే ప్రతి ఒక్క వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కూడా కలిసిమెలిసి పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులకు తావులేదు. పార్టీ సిద్ధాంతాలు కు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి. పనిచేయాలి. మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, చైర్మన్ పదవి దక్కించుకునే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని 22 వార్డుల్లో గెలిపించి ఇంచార్జిగా వచ్చిన నాకు డిప్యూటీ సీఎంకు బహుమతిగా ఇస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ మహిళా అధ్యక్షురాలు దోబ్బుల సౌజన్య మధిర మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పట్టణ మండల అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా సూరంశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# 12 వార్డు ప్రచారంలో దూసుకుపోతున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థినిమాది నేని సునీత

**వైరా సూర్య ఆర్ సి:**



వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 12 వార్డు నుంచి సిపిఎం పార్టీ సిపిఐ పార్టీలు బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని గా శ్రీమతి మాదినేని సునీత ప్రచారంలో దూసుకుపోతున్నారు వైరాలోని 12వ వార్డులు మిత్రపక్షాల నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం ఆదివారం నిర్వహించారు ప్రచారంలో సునీతకు మంచి స్పందన లభించింది గతంలో ఐదవ వార్డు కౌన్సిలర్ గా అనేక సంక్షేమ పథకాలను డ్రైనేజీ సిమెంట్ రోడ్లు మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించిన అనుభవంతో ఈ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్ గా ఆమె పోటీ చేస్తున్నారు. వార్డులో అందరికీ పరిచయమైన వ్యక్తిగా ప్రతి మనిషిని పేరు పెట్టి పిలిచి ఆప్యాయంగా పలకరించి ఆమె ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి బజారునందు మహిళలు ఆమె కు అండ దండగ ఉంటామని హామీ ఇస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలనిసునీత ను ఆశీర్వదించారు. ఈ ప్రచార కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జు గా మాదినేని దుర్గాప్రసాద్ మిట్టపల్లి కిరణ్ కుమార్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తోట నాగేశ్వరరావు వనమా హరిబాబు కొల్లా రాంబాబు కట్టానాగేశ్వరరావు మాడపాటి వెంకటి రంగా సత్యనారాయణ నిర్వహిస్తున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో రంగా వాసవి సుగల మాధవి తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు

# 13 వార్డు ప్రచారంలో మాదినేని నాగరాణి

**వైరా సూర్య ఆర్సి :-**



వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 13 వ వార్డు నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థినిగా మాదినేని నాగరాణి పోటీ చేస్తున్నారు. మొట్టమొదటిసారిగా రాజకీయాల్లో రావడం ఆమెకు కలిసొచ్చే విధంగా కనపడుతుంది వార్డులో మంచి ప్రతిస్పందన లభిస్తోంది సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా ఆమె అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి వార్డు ప్రజల మనల్ని పొందారు ఆస్ఫూర్తితోనే రాజకీయాల్లో ప్రవేశించి 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారని ఆమె తెలిపారు వార్డు ప్రజలను ఆశీర్వదించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో ఇన్చార్జిగా మాదినేనిసునీత లక్ష్మణరావు మాదినేని రాంనారాయణ షేక్ లాల్ అహ్మద్ ప్రచారంలో పాల్గొన్నారు.

# సిట్ విచారణ పేరుతో బిఆర్ఎస్ నేతల వేధింపులు తగదు

**- బిఆర్ఎస్ పార్టీ మధిర ఇంచార్జ్ లింగాల కమలరాజు**






**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల కేంద్రంలోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ పై కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేసిన సిట్ విచారణకు వ్యతిరేకంగా బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్మిక సంఘం అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో, బైక్ ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మధిర ఇంచార్జి లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణ బాపు పైన సిట్ విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలు చేయలేక ప్రజల దృష్టిని మరణించేందుకు కేసిఆర్ పై విచారణ చేస్తున్నారని విమర్శించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొడ్డిదారిన గెలిచేందుకు ఇటువంటి పన్నాగాలు పన్నుతూ పోటీలో నిలబడే బిఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నించగా అట్టి ప్రయత్నాన్ని బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న తమ సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ఖమ్మం వెళ్లే బస్టాండ్ సెంటర్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మండల కార్మిక సంఘం నేత బంధం నాగేశ్వరరావు, కొమ్మినేని ఉపేందర్ కాకాని శ్రీనివాసరావు, నాగరాజు, నరేష్, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, ఆళ్లపాడు సర్పంచ్ నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతకానిలో బిఆర్ఎస్ నిరసన

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సిట్ విచారణ పిలిచిన సందర్భంలో మండలం లో ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది, అరాచక కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కెసిఆర్ పై కక్ష సాధింపు పరంగా సిట్ విచారణకు పిలిచారని మండల వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు , బొగ్గు స్కాను ము బయటికి పొక్కడంతో సిట్టి పేరుతో ప్రజలను దారి మళ్ళించాలని తెరపైకి విచారణ పేరుతో కొత్త డ్రామాలు తెర లేపారని , చింతకాని మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మంకెన రమేష్, వంకాయలపాటి సత్యనారాయణ, లక్ష్మయ్య, గడ్డం శ్రీను, కొండలరావు, ముక్కంటి , ఏడుకొండలు, పొనుగోటి రత్నాకర్, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పూర్ణయ్య జావిద్, మీరా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 02 ఫిబ్రవరి 2026

# “తెలంగాణపై వివక్ష.. పేదలపై కక్ష!”





## -అంకెల గారడీ బడ్జెట్
## -బడ్జెట్ పై ఖమ్మం జిల్లా నేతల మండిపాటు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై ఖమ్మం జిల్లా రాజకీయ నేతలు నిప్పులు చెరిగారు. ఇదొక “ప్రజా వ్యతిరేక బడ్జెట్” అని, సామాన్యుడి ఆశలపై కేంద్రం నీళ్లు చల్లిందని మండిపడ్డారు. జిల్లా అభివృద్ధికి ఒక్క పైసా కేటాయించకుండా మొండిచేయి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.?తెలంగాణపై వివక్ష చూపించారని అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు వేల కోట్ల రూపాయలు కుమ్మరిస్తూ, తెలంగాణను కేంద్రం పూర్తిగా విస్మరించిందని నేతలు విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే ఏపీకి పెద్దపీట వేసి, తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని ధ్వజమెత్తారు. దేశానికి వెన్నెముక అయిన రైతులకు, కాయకష్టం చేసే పేదలకు ఈ బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదన్నారు. ధరల నియంత్రణకు గానీ, సంక్షేమ పథకాలకు గానీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.ఖమ్మం జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు, కొత్త పరిశ్రమల స్థాపనపై బడ్జెట్‌లో ఎలాంటి స్పష్టత లేకపోవడంపై నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది జిల్లా అభివృద్ధిని వెనక్కి నెట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.?”కేంద్ర బడ్జెట్ కేవలం కొన్ని రాష్ట్రాలకే పరిమితమైంది...తెలంగాణ హక్కులను కాలరాస్తూ, నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష చూపారు. ఇది పేదల బడ్జెట్ కాదు.. పేదల నడ్డి విరిచే బడ్జెట్ అన్నారు.?ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం తమ అసలు రంగు బయటపెట్టుకుందని, దీనికి తగిన గుణపాఠం తప్పదని ఖమ్మం నేతలు హెచ్చరించారు.

### ప్రజా వ్యతిరేక బడ్జెట్
### సీపీఐ(ఎం) నేత నున్నా నాగేశ్వరావు విమర్శలి

2026-27 కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేకమని, ఖమ్మం జిల్లా ప్రయోజనాలను పూర్తిగా విస్మరించిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మండిపడ్డారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు మాత్రమే కొమ్ముకాసేలా ఉందని ఆయన విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు, నవోదయ పాఠశాలల వంటి దీర్ఘకాలిక డిమాండ్లను కేంద్రం పట్టించుకోలేదన్నారు.?రైతులపై భారం మోపారని అన్నారు. వ్యవసాయానికి కేటాయింపులు పెంచినట్లు కనిపిస్తున్నా, ఎరువుల సబ్సిడీలో కోత విధించడం వల్ల రైతులపై భారం పెరుగుతుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు.?ఉపాధి హామీ నిర్వీర్యం చేశారని అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం ద్వారా పేదల పొట్ట కొట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.? సామాన్యుల అవస్థలు మరింతగా పెరిగాయన్నారు.విద్య, వైద్యం, ఆహార భద్రత వంటి కీలక రంగాలకు కేటాయింపులు తగ్గించి సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు.? అంకెల గారడీ చేశారని విమర్శించారు .పీఎం కిసాన్ సాయాన్ని రూ. 6000 లకే పరిమితం చేయడం, పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోవడం నిరాశాజనకమని పేర్కొన్నారు.? మొత్తంగా ఈ బడ్జెట్ వల్ల జిల్లాకు కానీ, సామాన్య ప్రజలకు కానీ ఎలాంటి ఉపయోగం లేదని నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

### సామాన్యులను విస్మరించిన బడ్జెట్: సిపిఐ నేత బాగం హేమంతరావు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం సంపన్న వర్గాలకు, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు విమర్శించారు. ఈ బడ్జెట్ పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశంలో నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరినా, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై బడ్జెట్‌లో ఎలాంటి స్పష్టత లేదని మండిపడ్డారు.?అంకెల గారడీగా ఉందని అన్నారు. వాస్తవాలకు దూరంగా, కేవలం అంకెల గారడీతో సామాన్యులను మోసం చేసేలా ఉందని ధ్వజమెత్తారు. జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, నిధుల భారాన్ని రాష్ట్రాలపై నెట్టడం ద్వారా ఈ పథకాన్ని కేంద్రం నీరుగారుస్తోందని ఆరోపించారు. ఎరువుల ధరలు పెరగడం, దిగుమతుల వల్ల పంట ధరలు పడిపోయే ప్రమాదం ఉందని.. దీనివల్ల సాగు రంగం మరింత సంక్షోభంలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ పురోగతికి కీలకమైన విద్య, వైద్య రంగాలకు సరైన కేటాయింపులు జరపలేదని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్‌తో పోల్చినప్పుడు తెలంగాణకు కనీస కేటాయింపులు చేయకుండా కేంద్రం మరోసారి వివక్ష చూపిందని హేమంతరావు విమర్శించారు.

### -సామాన్యుల నడ్డి విరిచే బడ్జెట్
### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించారని సంపన్న వర్గాలకు ఊతమిచ్చేవిధంగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదని ఆయన తెలిపారు.ఈ బడ్జెట్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుందని మోడీ ప్రభుత్వం కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్ తో మరోసారి తేటతెల్లమైందన్నారు. భారతదేశంలో అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య చేరుకుందని దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుందని ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్థావించలేదని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వాస్తవానికి దూరంగా బడ్జెట్లో అంకెల గారడీ చేశారు తప్ప మరోకటి లేదన్నారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల గురించి ఈ బడ్జెట్లో ఎక్కడ ప్రస్థావన లేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం పేరును విబి జి రామ్ జీ గా మార్చి పూర్తిగా తొలగించే ప్రయత్నాన్ని చేస్తుందని నూతి తెలిపారు. కేటాయింపులు చేసినప్పటికీ రాష్ట్రాలు 40 శాతం భరించాలని చెప్పటం ద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించిందని విద్య, వైద్యం లేని భారతదేశం ఎలా పురోగమిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో ఇప్పటికీ మెజార్టీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని కేటాయింపులు సరైన రీతిలో లేవని ఆయన తెలిపారు. బడ్జెట్ లెక్కల ప్రకారం రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పాటు దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోయే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ తెలిపారు.

### అంకెల గారడీ : కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి

బడ్జెట్లో అంకెల గారడీ చేసి రూ.53 లక్షల కోట్లు చూపారు తప్ప ఆదాయ మార్గాలను చూపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు.. కేవలం అప్పుల వసూళ్లు, ద్రవ్య లోటు బడ్జెట్ పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. 27శాతం అప్పులు వడ్డీలకే సరిపోతుందని దీనితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎలా చేపడతారని అన్నారు,అంకెల్లో చూపడానికి తప్ప ఇది ఆచరణ సాధ్యమయ్యే బడ్జెట్ కాదన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల ప్రస్థావనే లేదని ఇప్పటికే లేబర్ కోడ్ తో స్వేచ్ఛను హరించిన ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమాన్ని కార్మికులకు దూరం చేసిందని తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతే దేశ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికర -పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్షను ప్రదర్శించారని ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదని ఆయన తెలిపారు. కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదని ఆయన తెలిపారు.

# పలువురి బి ఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బందోబస్తు విధుల్లో ఉన్న ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచిన పలువురుపై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ను సిట్ అధికారులు విచారించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థన మేరకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ర్యాలీ లో 100 మందికి మించకూడదని, దిష్టి బొమ్మల దగ్ధం చేయడం, ట్రాఫిక్ కు అంతరాయం, రోడ్ పై ధర్నాలు చేయడం వంటి చర్యలు చేయకూడదనే షరతులతో ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయం నుండి అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 11.20 గంటల సమయంలో పరిమితికి మించి 200 లకు పైగా బైక్ లతో ర్యాలీ నిర్వహిస్తూ దాదాపు 300 మందితో ఇల్లందు క్రాస్ రోడ్ పై అడ్డంగా బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే చర్యను నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై పెట్రోల్ చల్లుతూ... భయభ్రాంతులకు గురిచేస్తూ ఉద్దేశపూర్వకంగా ఇన్స్పెక్టర్ కరుణాకర్ విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచడంతో అతని చేయి విరిగిందని, స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందించామ న్నారు.బందోబస్త్ విధులు నిర్వహిస్తున్న ఖమ్మం టూ టౌన్ ఎస్సై ఉఫాతుల్ రఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకుపంగ డాల నాగరాజు, అతని అనుచరులు పొయిల పొంగు ఉపేందర్, పొయిల పొంగు వెంకట్ ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలిం చినట్లు తెలిపారు, నామవరపు ఈశ్వర్, మా టేడి కిరణ్, భుక్య అశోక్ మరి కొంతమంది పై కేసులు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.





# ఫిబ్రవరి 28 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అంక్షాలు అమలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అంక్షాలు అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలుల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపర మైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు,జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అదేవిదంగా సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే సిటీ పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు .ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిటీ పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది

**-ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రతిపక్ష బిఆర్ఎస్ పై విమర్శలు**
**-కెసిఆర్ కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ ధర్నా**
**-ప్రభుత్వం తీరును ఎండగట్టిన సత్యనారాయణ,రామ్మూర్తి**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఆదివారం జూలూరుపాడు మండల కేంద్రం అంబేద్కర్ సర్కిల్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలకు అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని నడపడంలో విఫలం చెందిందని విమర్శించారు.రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ను ఫోన్ ట్యాపింగ్ కేసులో అక్రమంగా పేరును చేర్చిందన్నారు.అందులో భాగంగానే నోటీసులు ఇచ్చి సిట్ విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనకు పిలుపునిచ్చి ధర్నాలో కూర్చోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ని మరచి ప్రతిపక్ష బిఆర్ఆర్ పై విమర్శలు చేయడం వారి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే బిఆర్ఎస్ నాయకులను ప్రభుత్వం అక్రమ కేసులతో బెదిరించాలని చూస్తోందని, కాంగ్రెస్ బెదిరింపులకు భయపడేది లేదని





ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపూడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యదలపల్లి వీరభద్రం, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, తాళ్లూరి రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, పదిమల రాంబాబు, బోడా భోజ్య, పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు రామారావు, బుడిపూడి ప్రభాకర్, ప్రతాప్, మార్కాపూరి నరసింహారావు, మోదుగు నరసింహారావు, కొదుమూరి మల్లికార్జున్, ఇల్లంగి తిరపతి, చెంగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- మంత్రి కొండా సురేఖ**
**- ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లండి**
**-ఐక్యతతోనే విజయం సాధ్యం.. ఏదులాపురం సన్నాహక సభలో పిలుపు**



**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

### ఐక్యమత్యమే మహాబలం

అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ ఏకతాటిపైకి తేవడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

### ప్రజాక్షేత్రంలో సంక్షేమ విజయాలు






మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### ప్రచార హోరుకు సర్వం సిద్ధం

సోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బి-ఫామ్‌లు అందజేస్తామని, అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో వైభవంగా చండీ హోమం....

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం పౌర్ణమి ని పురస్కరించుకొని చండీ హోమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మూల మంత్రాలు పారాయణం చేస్తూ వివిధ రకాల హోమ ద్రవ్యాలు ఆవు నెయ్యి సమిధలు హోమగుండంలో సమర్పించారు. హోమ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ పాల్గొని ద్రవ్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి పౌర్ణమి రోజు చండీ హోమం, ప్రతి సోమవారం మహా అన్నదాన కార్యక్రమం, మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో పాల్గొనే భక్తులు ముందుగా వారి వివరాలను 9959108107ను సంప్రదించి నమోదు చేయించుకోవాలన్నారు.

# బడ్జెట్ లో విద్యా,వైద్య రంగాలకు కేటాయింపులు ఏవి..??

**-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-**



కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ రూ 53,47,315 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగానికి 10 శాతం నిధులు అనగా సుమారు రూ 5,34,000 కోట్లను కేటాయించాల్సి ఉండగా కేవలం రూ 1,39,289 కోట్లు నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని, వైద్య రంగానికి కేవలం 2.1శాతం నిధులను మాత్రమే కేటాయించిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బీజేపి అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని ఎక్కడా ప్రస్తావించలేదని రాష్ట్రంలో బీజేపీ కి 8 మంది ఎంపీలు ఉన్నా నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీల ప్రస్తావ న లేదని, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బడ్జెట్ అని ఆరోపించారు.

# అంగరంగ వైభవంగా నవ చండీయాగం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని కొత్తకొత్తూరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం లో ఆదివారం నవ చండీయాగం అంగరంగ వైభవంగా జరిగింది.తెల్లవారు జాము నుంచే దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలతో పాటు జీవరాశులు అన్ని సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ స్వరూపిణీ, చండీ పరాశక్తి ల నవ చండీయాగం వేద పండితులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.లోక కళ్యాణార్థం,దేశ,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆలయ ప్రధాన.అర్చకులు పంతంగి పవన్కుమార్ శర్మ తో పాటు పలువురు పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సూర్య
www.suryaa.com

సోమవారం 02, ఫిబ్రవరి 2026

# అన్నం పరబ్రహ్మ స్వరూపిణి

**– అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం**




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– మాఘమాసం పౌర్ణమి సందర్భంగా అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య, పున్నమి రోజులో సదరు ట్రస్ట్ నిర్వాహకులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, సీనియర్ లైన్స్ క్లబ్ నెంబర్ కోనేరు పూర్ణచంద్రరావు, ట్రస్ట్ చైర్మన్ తాటిపల్లి శంకర్ బాబు, ఆర్యవైశ్య అన్నదాన సత్రం పాలకమండలి అధ్యక్ష, కార్యదర్శులు కంభంపాటి రమేష్, మిట్టపల్లి పాండురంగారావులు ప్రారంభించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం నాయకులు పల్లబోతు వాసుదేవరావు ( వాసు) కృష్ణవేణి కళాశాల అధినేత కోటేశ్వరరావు లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అని... అన్నదానం చేయడం మంచి ఆలోచన అన్నారు. ప్రతినెల అమావాస్య, పౌర్ణమి తిథులను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షనీయమన్నారు. ప్రతి ఒక్కరు సంపాదించుకున్న దానిలో కొద్దో గొప్పో ఇలాంటి కార్యక్రమాలకి కేటాయించడం అనేది కేవలం వ్యాపార వర్గాలకు సంబంధించిన వారికి మాత్రమే సాధ్యపడుతుందన్నారు.

## బాదావత్ గమ్లీ కుటుంబానికి బియ్యం అందించిన నాగేశ్వరావు,శ్రీనివాసరావు




జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన బాదావత్ గమ్లి ఇటీవల మరణించారు. గమ్లీ కుటుంబ పరిస్థితి తెలిసిన జూలూరుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,వ్యాపార వేత్త ముంగముడి నాగేశ్వరావు,కన్నెకంటి శ్రీనివాసరావు లు 50 కేజీల బియ్యాన్ని గ్రామ సర్పంచ్ భూక్యా ప్రసాద్ చేత గమ్లీ కుటుంబానికి అందేలా చూసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ శ్రావణి, వార్డు సభ్యులు బానోత్ హరిబాబు,కొమ్మినేని వెంకటేశ్వరావు, గ్రామస్తులు నునావత్ శ్రీను, భూక్య భద్రం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ విచారణ సరైంది కాదు

**–కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకం**
**– కాపు కృష్ణ, గూడెల్లి యాకయ్య, పూల రవీందర్**
**–రుద్రంపూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేత**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది తెలంగాణ ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను టీబీజీకేఎస్, బిఆర్ఎస్ నాయకులు కాపు కృష్ణ, గూడెల్లి యాకయ్య, పూల రవీందర్‌లు తీవ్రంగా ఖండించారు. ఆదివారం రుద్రంపూర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిట్ నోటీసుల పేరుతో కెసిఆర్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజలందరూ గమనిస్తున్నారనేది మరిచిపోవద్దని పేర్కొన్నారు. మొన్న హరీష్ రావు,ఆ తరువాత కేటీఆర్, ఈరోజు తెలంగాణ జాతిపిత కెసిఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చని భావించడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శని వ్యాఖ్యానించారు . తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చరిత్రను సృష్టించినవాడు కేసీఆర్ అయితే, తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తూ ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డిఅని ఆరోపించారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని.. తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉన్నదని ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. రుద్రంపూర్ గ్రామ పంచాయతీలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి బుద్ధి ఇవ్వాలని అంబేద్కర్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక వర్గం,మాజీ సర్పంచులు, గుమ్మడి సాగర్, పూల రవీందర్, ఆంజనేయులు, యూసుఫ్, ఉమర్, రవి తదితర ముఖ్య నాయకులు,ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై కుట్రలను ఖండిస్తూ దమ్మపేటలో భారీ బైక్ ర్యాలీ



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షతో సాగిస్తున్న కుతంత్రాలను నిరసిస్తూ దమ్మపేట నుంచి మందలపల్లి వరకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నాయకులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ కోసం పోరాడిన నాయకుడిపై అక్రమంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు హామీల గురించి అడుగుతున్న నేపథ్యంలో వారందరిని డైవర్ట్ చేయడం కోసమే కెసిఆర్,కెటిఆర్ ,హరీష్ రావుని బద్నాం చేస్తున్నారని. ఈ ర్యాలీలో మండల పార్టీ అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– సర్దార్ మెకానిక్ షెడ్ లో వర్క్ చేసే సయ్యద్ సమీర్ అనే మెకానిక్ వర్కర్ జనవరి 1వ తేదీన బైక్ మీద వెళుతుంటే యాక్సిడెంట్ జరిగినది. హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ జనవరి 27న మరణించాడు. ఈ క్రమంలో పాల్వంచ మోటార్స్ అసోసియేషన్ సభ్యులు అటు బీద కుటుంబానికి బాసటగా నిలవాలని ఆలోచించి రూ 51000 ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 02, ఫిబ్రవరి 2026

# ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి భక్తుల శరణాగత దీక్ష ఇరుముడి





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- శ్రీనివాసగిరి గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు చేపట్టినటువంటి శ్రీవేంకటేశ్వర శరణాగతి ఏడు వారాల దీక్ష ఇరుముడి కార్యక్రమము భక్తులు మరియు దీక్ష చేపట్టినటువంటి గోవిందుల కుటుంబ సభ్యుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, ఆరుట్ల పణిరాజు స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గత 49 రోజులుగా ఎంతో కఠోర నియమాలతో ఈ దీక్షను చేపట్టినటువంటి స్వాములు ఇరుముడి కార్యక్రమం తరువాత స్వామివారి ఆలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి పాల్వంచ బస్టాండ్‌కి చేరుకున్నారు. అనంతరం భక్తులందరూ తిరుపతికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని దీక్షా విరమణ చేయడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు నగేష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమములో భక్తులు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొత్త వెంకటేశ్వర్లు, అధ్యక్షులు డా. బిక్కసాని సుధాకర్ రావు, భక్త సమాజ అందలి అధ్యక్ష, కార్యదర్శులు ఊకే చద్రయ్య, తాటికొండ శ్రీలత, సేవా ట్రస్ట్ కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచార్యులు, సహాయక కార్యదర్శి ఏటుకూరి నరేశ్, సేవాదళ్ అధ్యక్ష, కార్యదర్శులు కొండ్లు శివ, పరిశిక కిరణ్, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నిడమనేని అనూష, రేనాటి స్రవంతి మరియు భక్త సమాజ మండలి సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల బరిలో 592 మంది అభ్యర్థులు

- 85 మంది నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థులు
- గుర్తింపు పొందిన పది పార్టీల నుండి అభ్యర్థుల నామినేషన్లు
- ఈ నెల మూడో తేదీన ఉపసంహరణలు





కొత్తగూడెం సూర్య,( మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆదివారం నాటికి 592 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు విడుదల చేసిన జాబితాలో పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో 10 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి ఆశవాహులు తమ నామినేషన్ దాఖలు చేశారు. రాజకీయ అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపనున్న క్రమంలో 85 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు. కాగా 60 డివిజన్ల నుండి807 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. అందులో 11 రిజెక్ట్ అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విడుదల చేసిన జాబితాలో పేర్కొన్నారు. బహుజనప సామాజ పార్టీ నుండి 6, బిజెపి నుండి 76, సిపిఐ 82, సిపిఎం 5, కాంగ్రెస్ 176, టిఆర్ఎస్ 124, జనసేన 16, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 12 తమ తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. అయితే ఇందులో ప్రధానంగా సిపిఐ,కాంగ్రెస్ పార్టీల మధ్య ఎన్నికల ఒప్పందం జరుగుతుందని మొదటి నుండి ఆ రెండు పార్టీల నాయకులు బరిలో నిలిచిన అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఆ రెండు పార్టీల మధ్య పొత్తు పై చర్చలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ముఖ్యంగా గుర్తింపు పొందిన 10 పార్టీల నుండి అభ్యర్థులు నామినేషన్ వేయడం జరిగింది. ఆయా రాజకీయ పార్టీలకు దీటుగా 85 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేసి ప్రధాన పార్టీల అభ్యర్థులకు సవాల్ విసిరారు. కార్పొరేషన్ ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొత్తగూడెం చేరుకొని పరిస్థితులపై ఆ పార్టీ నాయకులతో చర్చలు జరుపుతున్నారు. కార్పొరేషన్ పై పట్టు సాధించేందుకు కాంగ్రెస్, సిపిఐ పార్టీలతోపాటు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఏది ఏమైనా ఈ నెల మూడో తేదీన ఉపసంహరణలు జరుగుతున్న క్రమంలో ఏ పార్టీ నుంచి ఎంతమంది అభ్యర్థులు ఉపసంహరించుకుంటారో వేచి చూడాల్సిందే.

# టేకులపల్లిలో రౌడీయిజం





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లిలో రౌడీరాజ్యం నడుస్తోంది. కొందరు యువకులు రౌడీల్లా పొలిటికల్ నేతల సపోర్ట్‌తో పెట్రేగుతున్నారు. గ్రామంలో తన తమదే నడవాలంటూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని దాసుతండా పంచాయతీ రేగులతండా గ్రామంలో ఓ వ్యక్తిపై కొందరు యువకులు విచక్షణారహితంగా పలుమార్లు దాడికి పాల్పడిన ఘటన మండలంలోని ఆదివారం జరిగింది. బాధితుడు ఇస్లావత్ సాయికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని రేగులతండా గ్రామంలో క్రికెట్ ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా జీపుతో వచ్చి అందులో ఉన్న కర్రలతో ఇస్లావత్ గణేష్, ఇస్లావత్ తిరుపతి, ఇస్లావత్ నందు, నిఖిల్ లు విచక్షణారహితంగా కొట్టారని ఆరోపించారు. ఆదే కాకుండా ఇంటిపై దాడికి వచ్చి, తండ్రి ఆరోగ్యం బాగా లేకున్నా దాడికి పాల్పడి, అడ్డొచ్చిన తల్లి కళ్ళల్లో కారం కొట్టారని, గొడ్డలితో దాడికి వచ్చారని, టేకులపల్లి పోలీస్ స్టేషన్ కు గాయాలతో ఫిర్యాదుకు వెళ్ళి దగ్గరలో ఉన్న రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా చంపడానికి ప్రయత్నం చేశారని ఆరోపించారు. టేకులపల్లి పోలీస్ ఫిర్యాదు చేసినట్లు పోలీస్ అధికారులు తనపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తనకు ప్రాణహాని ఉందని బాధితుడు సాయికృష్ణ తెలిపారు.

# చర్మకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకు వెళ్తా

**-చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చదలవాడ సూరి**

**-ఘనంగా సంత్ గురు రవిదాస్ మహరాజ్ జయంతి వేడుకలు**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- సమాజ శ్రేయస్సు కోసం పరితపించిన గొప్ప మేధావి సంత్ గురు రవిదాస్ మహరాజ్ అని చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చదలవడా సూరి అన్నారు. ఆయన మార్గం అందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. సంత్ రవిదాస్ 650వ జయంతి వేడుకలు ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలోని చర్మకారుల సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చదలవాడ సూరి .. సంత్ రవిదాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చర్మకార కులంలో పుట్టిన వజ్రంగా సంత్ రవిదాస్‌ను అభివర్ణించారు. మానవతా సుగంధాన్ని విరజిమ్మే కవితోద్యమం ఆయన సొంతమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలగాలని, మనుషులంతా ఒక్కటేనన్న సమానత్వ సందేశాన్ని 14వ శతాబ్దంలోనే ఇచ్చిన సంత్ రవిదాస్ గొప్ప మహానుభావుడని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సైతం సంత్ రవిదాస్‌ను అనుసరించినట్టు చరిత్ర చెప్తున్నదన్నారు. సంత్ రవిదాస్ సేవా మార్గాన్ని రాష్ట్రంలో విస్తృత పరుస్తామని చెప్పారు. చర్మకారుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో చర్మకారులకు సంఘం గౌరవ సభ్యులు దాసరి సంజీవ్, పెద్దపూడి రాము, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపూడి నాగేంద్రబాబు, చర్మకారుల సభ్యులు బాబు, ప్రసాద్, శ్రీను, రాజేష్, ప్రభు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.ద

# చంద్రబాబునాయుడు పై అసభ్యకరమైన వ్యాఖ్యలపై ఖండించిన టిడిపి నాయకులు

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పై వైసీపీ నేత అంబటి రాంబాబు అసభ్యకరమైన పదజాలంతో దూషించడానికి దమ్మపేట మండల టిడిపి కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, ముల్కలపల్లి టిడిపి అధ్యక్షుడు తెల్ల చెన్నయ్య మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలబెట్టడానికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం ఆంధ్ర రాష్ట్రానికి వరప్రదాయం అయినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమంతో ముందుకు పోతున్న నారా చంద్రబాబు నాయుడు, చూసి ఓర్వలేని తనంతో ప్రతిపక్ష నాయకుడు స్థాయిని దిగజార్చుకొని ఈ విధంగా విషపూరితంగా మాట్లాడటం మానుకోవాలని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అంబటి రాంబాబుకు సరైన రీతిలో బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల టిడిపి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాయుడు వీరాస్వామి, నాయుడు సుబ్బారావు,నాయుడు బాబు రావు, చిర్రి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ కక్షతో కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపిన రేవంత్ రెడ్డి

### -వైరాలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ
### -మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



వైరా సూర్య ఆర్సి :--

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రజల గుండెల్లో నిలిచిన బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన వైరాలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.వైరా మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయ సమీప వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి ,మంజుల మదన్ లాల్ ,లకావత్ గిరిబాబు పాల్గొన్నారు శాంతినగర్ నుండి ర్యాలీ వైరాలోని తల్లాడ రోడ్ మధిర రోడ్లో వరకు కొనసాగింది , ఈ ర్యాలీ లో జై తెలంగాణ జై కెసిఆర్ నినాదాలతో మారుమోగింది. అనంతరం తిరిగి వైరా రింగ్ రోడ్డు వద్దకు ర్యాలీ చేరుకుంది.ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఇచ్చిసాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడం హేయమైన చేరియా, రాజకీయ కక్షతో చేసిన చర్యగా తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ఎలాంటి అక్రమాలు లేవని, ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. వయసు మీద పడిన వారిని విచారించే విధంగా నిబంధనలు ఉంటాయని సిట్ అధికారులు అలాంటి నిబంధనలను అతిక్రమించింది అన్నారు. విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు ఎన్ని కుట్రలో పందిన కేసీఆర్ను ఏమీ చేయలేరని ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని అన్నారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు ,మద్దెల రవి ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా



కృష్ణార్జునురావు వ,నమా విశ్వేశ్వరరావు, దోంతేబోయిన వెంకటేశ్వర్లు ,కొత్త వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు ,మాదినేని దుర్గాప్రసాద్, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నూకల వాసు, మాదినేని సునీత ,మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి,మేదరమెట్ల రాము, మిట్టపల్లి కిరణ్,అయినాల కనకరత్నం, బత్తుల లింగారావు, విలాస్ సాగరం నరేష్, మడిపల్లి కృష్ణ,తిరుపతి శ్రీను, ఆధూరి ప్రేమ్ కుమార్, వేల్పుల రవి,కారుకొండ బోస్. నూకల ప్రసాద్ ,గుజ్జర్లపూడి దేవరాజు, దొంత బోయిన వెంకటనారాయణ ,వల్లేపూ రాము ,రంగా సత్యనారాయణ ,మాదినేని లక్ష్మణ్ ,నల్లమోతు లక్ష్మీనారాయణ ,మాదినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గండు హరికిశోర్ గౌడ్ తనయ జీ షణ్ముఖ ప్రియకు గద్దర్ స్ఫూర్తి అవార్డు

ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రముఖ , సంస్కృత ,తెలుగు భాష పండితులు, జ్యోతిష్య, వాస్తు, హస్త సాముద్రిక నిపుణులు. డాక్టర్. గండు హరికిషోర్.తనయ జి .షణ్ముఖప్రియ ఎక్స్పర్ట్ ఇన్ కోడింగ్, డీ కోడింగ్,వెబ్ డిజైనింగ్, వెబ్ డెవలప్మెంట్ .విభాగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం షణ్ముఖ ప్రియ ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ జూనియర్ కాలేజీం2 విద్యనభ్యసిస్తున్నారు. ఈమెకు గద్దర్ నేషనల్ ఇన్స్పిరేషనల్ 2026 అవార్డును అతి పిన్న వయస్సులోనే తెలుగు విశ్వ విద్యాలయం నుంచి అందుకున్నారు. గద్దర్ స్ఫూర్తి పురస్కారంను గద్దర్ కుమార్తె డాక్టర్. జీవి వెన్నెల గద్దర్. చైర్ పర్సన్ తెలంగాణ సాంస్కృతిక సారథి , డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి మాజీ కేంద్ర మంత్రి, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ పుడమిసాహితీ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపకులు, కళారత్న డాక్టర్ తిరుమల బాల్ రెడ్డి, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ వ్యవస్థాపకులు రొయ్యూరి శేష సాయి, నేషనల్ చీఫ్ డైరెక్టర్ యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ధారావత్ బాల సన్ నాయక్, , యామినేని ఉప్పల్ రావు ఈస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు యామినేని ఉప్పల్ రావు, అయ్య చైర్మన్ ఏపీ జానపద సంక్షేమ సంఘం మిరియాల వెంకటరమణ ,ఫ్యాన్ ఇండియా సంస్థ వ్యవస్థాపకులు అద్దంకి రాజా చేతుల మీదుగా గద్దర్ స్ఫూర్తి పురస్కార అవార్డుని అందుకున్నారు. ఈమేరకు పలువురు అభినందనలు తెలిపారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న 3వ వార్డ్ సిపిఎం పార్టీ అభ్యర్థి

### -మేదబోయిన నాగమణి గోవింద్, ఏదులాపురం మున్సిపాలిటీ
### . మీ బిడ్డల నన్ను ఆశీర్వదించండి



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నిక లలో 3 వార్డు కౌన్సిలర్ సిపిఎం పార్టీ మేద బోయిన నాగమణి గోవింద్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం లో గడపగడపకు సిపి ఎం నినాదంతో ప్రచారంలో ఊరెత్తిస్తున్నారు. సిపిఎం పార్టీ పరిపా లనలో చేపడుతున్న సంక్షేమ ఫలా లను ప్రతి ఒక్కరికి వివరిస్తూ అభివృద్ధి జరగా లంటే సిపిఎం ఓటెయ్యాలని ఎదు లాపు రం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రం లోనే రోల్ మోడల్ గా చేస్తానని అభయమిచ్చిన ఆశీస్సులతో 3వ వార్డు ను అభివృద్ధివైపు సంక్షేమ వైపు నడిపిస్తానని వారు అభయ మిచ్చారు. వార్డు లోని ఓటర్లందరూ సిపిఎం పార్టీకే తమ యొక్క మద్దతును తెలియ జేస్తున్నారని జోరుగా హుషారుగా వందలాది మంది కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ విజయం నల్లేరు మీద నడకేనని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్య క్రమంలో సీనియర్ సిపిఎం పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కేంద్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను మరోసారి నిరాశపరిచింది



ఖమ్మం (సూర్య బ్యూరో):

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో 9వసారి ప్రవేశపెట్టిన జాతీయ బడ్జెట్ 2026-27 తెలంగాణ ప్రజలను మరోసారి నిరాశపరిచిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.కేంద్ర ప్రభుత్వం 54.1 లక్షల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ప్రవేశపెట్టి కూడా ఇందులో తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో ఆవేదన చెందారు.తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి ఈ బడ్జెట్ ప్రబల నిదర్శనమన్నారు. దేశాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న తెలంగాణకు ఈ బడ్జెట్లో కూడా తీవ్ర అన్యాయం జరగడం బాధాకరమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాష్ట్ర ఏర్పాటు జరిగి 12 ఏండ్లు దాటిన విభజన చట్టంలో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేరకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్),మెట్రో రైలు మార్గం విస్తరణ,సాగునీటి ప్రాజెక్టులకు పైసా కూడా కేటాయించకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు.ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం),నవోదయ, సెంట్రల్ స్కూల్స్ ఏర్పాటు ప్రస్తావన కూడా బడ్జెట్లో లేదన్నారు.రైతుల సంక్షేమం, ఉద్యోగాల కల్పన గురించి ఎటువంటి హామీలు కూడా బడ్జెట్లో పేర్కొనకపోవడం అభ్యంతరకరమన్నారు. కాంగ్రెస్,బీజేపీలకు రాష్ట్రం నుంచి 8౦8 మంది లోకసభ సభ్యులు ఉన్నా, అందులో ఇద్దరు మంత్రులుగా కొనసాగుతున్నా బడ్జెట్లో తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష నెలకొనడం బాధాకరమని ఎంపీ వద్దిరాజు అన్నారు.

# సర్వం.. సాయి స్మరణ

### - సర్వం.. సాయి స్మరణ. సత్యసాయి నామంతో పులకించిన ఎర్రగడ్డ
### -కనులపండువగా శత జయంతి వేడుకలు
### -స్వర్ణ రథంపై బాబా చిత్రపటం ఊరేగింపు, -అలరించిన సంగీత, నృత్య, కళా ప్రదర్శనలు



తిరుమలయపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-

రాష్ట్ర వ్యాప్తంగా సత్య సాయిని గ్రామ గ్రామ పరిచయం చేసే దిశగా గత కొన్ని రోజులుగా సత్య సాయి జిల్లాలో నిర్వహించిన ఈ రాతయాత్ర కార్యక్రమం ఆదివారం ఖమ్మం జిల్లాలోని తిరుమలాయ పాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామానికి చేరి ంది. సత్యం, అహింస, ప్రేమ,భక్తి, మార్గంలో అని బోధించిన సత్య సాయి మార్గంలో ప్రజలు శాంతితో ఉండాలనే ఉద్దేశంతో కొనసాగిన ఈ రథ యాత్రలో మహిళ నృత్యాలు చేస్తూ సాయి కీర్తనలు పాడారు. కార్యక్రమములో ఎర్రగడ్డ గ్రామ సర్పంచ్ దంపతులు నల్లమల్ల కీర్తి నిరణ్ కుమార్, గ్రామ పెద్దలు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రమేష్, గ్రామ పెద్దలు బత్తుల రాధాకృష్ణ, చింతలపూడి రాము, అర్తిమల్ల లక్ష్మీనారాయణ, ఇంటూరి హరి గోపాల్, గడ్డం వీరభద్రం, సోమనపల్లి ఉపేందర్ , భజన బృందం , భక్తులు భారీ సంఖ్యలు రథం ఊరేగింపులో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 02 ఫిబ్రవరి 2026

# భారతదేశ సేవే పరమావధిగా గుంపెల్లగూడెం గ్రామానికి గర్వకారణం "సీమ సురక్ష బల్ జవాన్" దారావత్ వీరు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 1ఊసింగరేణి మండలం,గుంపెల్ల గూడెం గ్రామపంచాయతీ చెందిన నివాసి"సీమ సురక్ష బల్ జవాన్" దారావత్ వీరు దేశ రక్షణలో తన జీవితాన్ని అంకితం చేసి,సేవా త్యాగాలకు ప్రతీకగా నిలుస్తున్నారు. సరి హద్దుల్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ..ప్రాణాల్ని పణంగా పెట్టి మాతృభూమి భద్రతకై నిత్యం అప్రమత్తంగా ఉండే జవాన్ వీరు నిజమైన దేశభక్తికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు.వీధి స్థాయిలో ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందించిన నిష్ఠావంతమైన సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం ప్రత్యేక పురస్కారం అందజేయడం గుంపెల్ల గూడెం గ్రామానికి గర్వకారణంగా మారింది.




విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ,సమయపాలన, ప్రజల పట్ల ఉన్న సేవాభావం ప్రతి పౌరుడికి ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కృష్ణ వేణి మాట్లాడుతూ,దేశం కోసం తన సుఖసౌఖ్యాలను త్యజించి,సరిహద్దుల్లో కాపలా కాస్తున్న మా గ్రామ కుమారుడు దారావత్ వీరు గుంపెల్ల గూడెం గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటుతున్నారు.ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.అలాగే గ్రామ ఉద్యోగ సంఘ ప్రతినిధులు గుగులోత్ శంకర్,బానోత్ వీరన్న, బానోత్ రమేష్ (ఆర్మీ) మాట్లాడుతూ,భారతదేశ రక్షణతో పాటు ప్రజా రక్షణలోనూ జవాన్ వీరు చూపుతున్న అంకితభావం ప్రశంసనీయం అని అన్నారు.గ్రామ పెద్దలు గుగులోత్ వీర బాబు, లకావత్ రాము మరియు వివిధ రాజకీయ పార్టీల నాయ కులు,కుల సంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు .సమాజంలో శాంతి,భద్రతలు నిలవాలంటే సైనికుల త్యాగాలు మూలస్తంభాలని పలువురు వ్యాఖ్యానించారు.

మంచు కొండలు,ఎడారులు, అరణ్యాలు అనే తేడా లేకుండా మైనస్ డిగ్రీల చలిలోనూ,మండే ఎండల్లోనూ దేశ పతాకం రెపరెపలాడేందుకు తమ జీవితాలను అర్పిస్తున్న జవాన్ల సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని జవాన్ దారావత్ వీరుకు ఘనంగా అభినందనలు తెలిపారు.దేశం పిలిస్తే ప్రాణం, అర్పించడానికైనా సిద్ధమే అన్న సంకల్పాన్ని తన సేవల ద్వారా చాటుతున్న దారావత్ వీరు గుంపెల్ల గూడెం గ్రామానికి మాత్రమే కాదు సమస్త తెలంగాణకే గర్వకారణంగా నిలుస్తున్నారు.దేశం కోసం జీవించే జవాన్లే నిజమైన నాయకులు దేశభక్తే వారి ఆయుధం త్యాగమే వారి శ్వాస అని ఎందరో మహానుభావుల గత చరిత్ర చెబుతోంది.

# మీ వాడిని మీ ఇంటి వాడిని ఆశీర్వదించండి

## -5వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ నాగేంద్ర ప్రసాద్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో 5 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ నాగేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణు లతో కలిసి ఇంటింటి ప్రచారంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ప్రచా రంలో ఊరెత్తిస్తున్నారు మీ వాడిని మీ ఇంటి వాడిని నన్ను ఆశీర్వదించండి అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి పరిపాలనలో చేపడుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ఓటెయ్యాలని ఎదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేస్తానని అభయమిచ్చిన రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో 28వ వార్డు ను అభివృద్ధివైపు సంక్షేమ వైపు నడిపిస్తానని వారు అభయమి చ్చారు. వార్డు లోని ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీకే తమ యొక్క మద్దతును తెలియజేస్తున్నారని జోరుగా హుషారుగా వందలాది మంది కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిపి, షుగర్ లను అదుపులో ఉంచుకోవడమే ఆరోగ్యకరమైన జీవితానికి కీలకం

## -విజయవంతంగా ప్రత్యేక వైద్య శిబిరం

## - ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



బిపి, షుగర్ అదుపులో ఉంచుకోవటమే ఆరోగ్యకర మైన జీవితానికి కీలకమని ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ అన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్య క్యాంపుల సేవలు మండల ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదిక ప్రాంగణంలో ఆ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపి, షుగర్ ల వైద్య శిబిర ం విజయ వంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం లను అదుపులో ఉంచుకోవడం ఆరోగ్యకరమైన జీవితానికి చాలా కీలకమని అన్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపి ండాలు, కళ్లు మరియు నరాలపై తీవ్ర పడుతుందని అన్నారు. క్రమబద్ధమైన చేస్తే గుండె, మూత్రపిండాలు, కళ్లు మరియు నరాలపై తీవ్ర పడుతుందని అన్నారు. క్రమబద్ధమైన తనిఖీలు, సరైన మందులు, ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం ద్వారా ఈ వ్యాధులను అప్రమత్తంగా నియంత్రివచ్చని తెలిపారు. రక్తపోటు, బ్లడ్ షుగర్ స్థాయిలను తరుచుగా పరీక్షించుకొని రికార్డులను నిర్వహించాలని అన్నారు. ఉప్పు వాడకాన్ని తగ్గించాలని, చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజు కనీసం 30 నిమిషాల వేగవంతమైన నడక లేదా వ్యాయామం చేయాలని అన్నారు. షుగర్ లేదా బిపి సాధారణంగా ఉన్నా, వైద్యులు సూచించిన మందులు ఆపకుండా వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, క్యాంపు సహాయకులు యంగల గిరి, బొమ్మ సతీష్ కుమార్, గోపి, షేక్ నజీరు, దుగ్గి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం

## - ఐ.ఎన్.టి.యు.సి ముఖ్య కార్యకర్తల సమావేశం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**





సత్తుపల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిలు ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , జాయింట్ జనరల్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఐ.ఎన్.టి. యు.సి యూనియన్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ఉద్యోగులకు 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా , ఉద్యోగుల పిల్లల డిపెండెంట్ ఉద్యోగ వయోపరిమితి 35 సంవత్సరముల నుండి 40 సంవత్సరం వరకు పెంపు , సింగరేణిలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇప్పించామని , కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రమాద బీమా , సింగరేణిలో 2539 ఉద్యోగాల భర్తీ చేయడం , 798 ఎక్స్టర్నల్ పోస్ట్ లు ఉండగా , 1741 కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. ఐఎన్టియుసి యూనియన్ సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల, ఉద్యోగుల అలవెన్స్ లపై ఆదాయ పన్ను రద్దు చేపించే విధంగా పనిచేస్తుందని. తెలియజేశారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో గుర్తింపు సంఘంగా గెలుపు సాధిస్తుందని తెలియజేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సంస్థ పరిరక్షణ ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం , సెంట్రల్ కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు , అభిషేక్ , రామారావు ఫిట్ సెక్రటరీ , జేవిఆర్ ఓసి , బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేష్ పిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ నాయకులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామములోని గంగమ్మ తల్లి అమ్మవారి దేవాలయానికి కుర్చీల వితరణ...



## ధాత.. మేకల నాగార్జున

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 1ఊసింగరేణి గ్రామంలోని సుబ్బయ్య నీటి కుంట ప్రక్కన శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి గుడి ప్రక్కన సింగరేణి కాలరీస్ నిర్మించిన సత్రాన్నికి సంబంధి ంచిన,లింగం బంజారా గ్రామ నివాసి మేకల నాగార్జున యాదవ్ తాత మేకల రాఘవయ్యా యాదవ్ జ్ఞాపకార్థం వంద కుర్చీలు జిట్టబోయిన శ్రీను చేతుల మీదుగా బహుకరించారు.ఈ సందర్భంగా జిట్టబోయిన శ్రీను మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగ పడే గంగమ్మ తల్లి సత్రానికి నాగార్జున యాదవ్ వాళ్ళ తాతా పేరుతో కుర్చీలు ఇవ్వడం శుభ పరిమాణం అని అన్నారు. కార్యక్ర మంలో గుడి నిర్వాహకులు ఇమ్మడి

# కలసి వస్తే...కలుపుకుపోతాం..



-పొత్తుల వ్యవహారం అధిష్టానం చూసుకుంటుంది
- రెబల్స్ పోటీ నుంచి తప్పుకోవాల్సిందే ...
- గెలుపే మా లక్ష్యం బిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పాలి
-సమన్వయంతో పని చేస్తాం, అన్ని మున్సిపాలిటీలు మావే ..
-మీడియా సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ

**ఖమ్మం, ఫిబ్రవరి 1 ( సూర్య బ్యూరో ):**

మున్సిపల్ ఎన్నికల్లో ను కాంగ్రెస్ తో సిపిఐ కలిసే ఉంటుంది.... తమతో ఆ పార్టీ కలిసి వస్తే తప్పకుండా కలుపుకుని ముందుకు వెళతాం... అయినా ఆ విషయాలను అధిష్టానం చూసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పొత్తులపై స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం ఖమ్మం వచ్చిన ఆమె జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందర్నీ సమన్వయం చేసుకుని, ముందుకు వెళు తున్నామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండానే ఎగురుతుందని, అందుకు కావాల్సిన కృషి జరుగుతుందని చెప్పారు.నూటికి నూరు శాతం కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తుందన్నారు.ఇచ్చిన అన్ని హామీలను ప్రజా ప్రభుత్వం అమలు చేసిందని, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళుతుందని అన్నారు. ఎన్నికల్లో కొంతమంది డబ్బు, ఇతర వాటితో ప్రజల్ని ప్రలోబాలకు గురి చేస్తున్నారని, బిఆర్ఎస్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి సంస్కృతి బి ఆర్ ఎస్ కు మాత్రమే ఉందని, డబ్బుతో ఓట్లను కొనాలని చూస్తుందని, అటువంటి వారికీ తగిన గుణపాఠం నేర్పి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అమెరికా పర్యటన లో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించి, అభ్యర్దుల ఎంపికపై దిశా నిర్దేశం చేశారని అన్నారు. సీఎం ఆదేశాలు పాటిస్తూ రెబల్స్ లేకుండా ఒక్కరే ఎన్నికల బరిలో నిలవాలన్నారు. పార్టీ, అధిష్టానం నిర్ణయం మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, ఒక్కరి కంటే ఎక్కువ మంది నామినేషన్ లు వేశారని, అటువంటి వారు నామినేషన్ లు ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోటీలో రెబల్స్ ను సహించేది లేదన్నారు. అలాంటి వారు స్వచ్ఛందంగా బరి నుంచి తప్పుకోవాలని కోరారు. జిల్లా బాద్యుల సూచనలు, ఆదేశాలు మేరకు నడుచుకుంటూ కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైనా ఉందన్నారు. అందరూ ఒకే తాటిపైకి వచ్చి, పని చేయాలన్నారు. మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు.

# నాగరాజు అరెస్టును ఖండించిన ఎమ్మెల్సీ తాతా మధు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజుతో పాటు పార్టీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మం జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. ఆదివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధంలో ఉన్న నాయకులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ పరామర్శించారు.?అనంతరం మీడియాతో తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తోందని మండిపడ్డారు. పగడాల నాగరాజు, మాటేటి కిరణ్, భూక్య అశోక్, పోలే పోగు వెంకట్, ఉపేందర్, ఈశ్వర్ లపై బనాయించిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని కోరారు.అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ శ్రేణులను భయపెట్టలేరని, పార్టీ నాయకత్వం కార్యకర్తలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.?ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళితో పాటు లీగల్ సెల్ సభ్యులు బిచ్చల తిరుమలరావు, సుగుణ రావు, రామ్మూర్తి తో పాటు ముత్యాల వెంకట అప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగన్న బోయిన సతీష్, సద్దషేక్, బలుసు మురళీకృష్ణ, ఆరెంపుల వీరభద్రం, మోసిన్, షకీన, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుంటే ఫేక్ యూనివర్సిటీలతో అడ్మిషన్స్ చేస్తున్న ఫేక్ కన్సల్టెన్సీలు

-కార్పొరేట్,ప్రైవేట్ ఫేక్ యూనివర్సిటీల అడ్మిషన్స్ ను అడ్డుకున్న వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు.
- ఫేక్ యూనివర్సిటీల,కన్సల్టెన్సీ లపై నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
-ఫేక్ యూనివర్సిటీల,కన్సల్టెన్సీ లతో అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం అడ్డుకుంటాం
-ఏఐఎస్ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ, ఏఐవైఎఫ్, పిడిఎస్యు, జార్జి రెడ్డి పిడిఎస్యు ,ఐసా వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నేతల హెచ్చరిక.
- పోరాట ఫలితంగా విద్య మహోత్సవ్ పేరుతో జరిగిన వివెంట్ నిలిపివేత,నిర్వాహకులు అరెస్ట్.








**ఖమ్మం(సూర్య మేజర్ న్యూస్):**

ఇంటర్మీడియట్ విద్యార్థులకు,తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ఇంజినీరింగ్,నీట్ అడ్మిషన్ల కోసం ఫేక్ యూనివర్సిటీలతో ఫేక్ కన్సలటెన్సీతో కార్పొరేట్,ప్రైవేట్ యూనివర్సిటీలు అడ్మిషన్స్ చేస్తున్నారని విద్యార్థు లు తల్లితండ్రులు మోసపోవొద్దని అలా అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం అన్ని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నేతలు ఇటుకల రామకృష్ణ, తుడుం ప్రవీణ్,చింతల.రమేష్,జి .మస్తాన్, జెమ్మి. అశోక్, మందా సురేష్,లక్ష్మణ్, సాగర్ లు హెచ్చరించారు.స్థానిక ఖమ్మంలో బైపా స్ రోడ్డు ప్రక్కన దోరేపల్లి కన్వెన్షన్ హాల్ లో ఇంజినీరింగ్, నీట్ అడ్మిషన్ల కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇతర రాష్ట్రాల ఫేక్ యూనివర్సిటీలతో,ఫేక్ కన్సల్టెన్సీలతో నిర్వహించిన విద్య మహోత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని వామపక్ష విద్యార్థి ,యువజన సం ఘాల ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది.

ఈ సందర్భ ంగా పోలీసులకు,సంఘాల నేతలకు తీవ్ర వాగ్వాదం జరిగింది.గేట్లు నెట్టు కుని పోయి వివెంట్ బ్యానర్లను, కటౌట్ లను చించివేయడం జరిగింది

# గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జూనియర్ లెక్చరర్స్ కి టీజీవోస్ సభ్యత్వం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. లింగానాయక్ ఆధ్వర్యంలో ఏలూరి శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులు టీజీఈజెఎసి సెక్రెటరీ జనరల్ నాయకత్వంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, సమక్షంలో జి.ఎల్. ఏ.టి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ రామారావు, ఉపాధ్యక్షులు స్రవంతి జాహ్నవి ప్రసాద్ ప్రవీణ్ కుమార్ శాంతి ప్రియ ఐలేశ్వర్ రవి నరేష్ కుమార్ మాధవి నజియా, లావణ్య, ఈశ్వరి, లహరి ప్రియ, ఉష, అనూష, మౌనిక, జిల్లాలోని 60 మంది జూనియర్ లెక్చరర్స్ సభ్యత్వని తీసుకున్నారు తీసుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. లింగా నాయక్ మాట్లాడుతూ జూనియర్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి టీజీవో సహకరించాలని, సీనియారిటీ, పే ప్రొటెక్షన్, స్పౌజ్ ఎంప్లాయీస్ ఓడి విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ జి.ఎల్. ఏ.టి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అధ్యాపకుల సమస్యలకి గెజిటెడ్ అధికారుల సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిజిఓ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబటి అనుచిత వ్యాఖ్యలను ఖండించిన:- వైరా టీడీపి

**వైరా సూర్య ఆర్సీ:--**



ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మీద వైసిపి నాయకుడు అంపటి రాంబాబు నోటికొచ్చినట్లు మాట్లాడుతూ పేపర్లో కూడా రాయన పదాలు వాడుతూ సభ్యసమాజిక . తలదించుకునేటట్టు చేస్తున్నారు వైసీపీ నాయకులు వాళ్ల అధినాయకుడు మాట్లాడే భాష ఖండించకుండా చంద్రబాబు ని వాళ్ళ అమ్మ ని లోకేష్ బాబుని బూతులు తిడతానికే ఎంచుకున్నారు . బాబు . ఆంధ్రప్రదేశ్ డెవలప్ కోరుకుంటూ నీతి నిజాయితీగా ఉండాలని పార్టీ నాయకులకు సూచిస్తూ క్రమశిక్షణ తప్పకుండా ఉండాలని టిడిపి వాళ్లకి చెబుతున్నారు కానీ వైసీపీ నాయకులు అభివృద్ధి ఓరవలేక వాళ్ళు ఇష్టం వచ్చినట్టు చంద్రబాబుని పేలాపాలు నిందలు మోపుతున్నారు ఇది సమాజానికి మంచిది కాదని వైరా తెలుగుదేశం పార్టీ టౌను మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వైరా తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడు అర్జున్ రావు కార్యదర్శి గుడ్ల నాగేశ్వరావు మాజీ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు. మందడపు మసూదన్ రావు . చావ రవి.మద్దినేని రామారావు. దినేష్ బోడపూడి మురళి కొండపల్లి నారాయణ మద్దినేని రామారావు. పొన్నెకంటి కొండలరావు. పూనాటి సత్యం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
సోమవారం 02 ఫిబ్రవరి 2026

# సామాన్యుల నడ్డి విరిచే బడ్జెట్

## -నిరాశ నిస్పృహలకు గురి చేసిన బడ్జెట్
## -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించారని సంపన్న వర్గాలకు ఊతమిచ్చేవిధంగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుందని మోడీ ప్రభుత్వం కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్ తో మరోసారి తేటతెల్లమైందన్నారు. భారతదేశంలో అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య చేరుకుందని దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుందని ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్థావించలేదని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వాస్తవానికి దూరంగా బడ్జెట్లో అంకెల గారడీ చేశారు తప్ప మరొకటి లేదన్నారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల గురించి ఈ బడ్జెట్లో ఎక్కడ ప్రస్థావన లేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం పేరును విబి జి రామ్ జీ గా మార్చి పూర్తిగా తొలగించే ప్రయత్నాన్ని చేస్తుందని నూతి తెలిపారు. కేటాయింపులు చేసినప్పటికీ రాష్ట్రాలు 40 శాతం భరించాలని చెప్పటం ద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించిందని విద్య, వైద్యం లేని భారతదేశం ఎలా పురోగమిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో ఇప్పటికీ మెజార్టీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని కేటాయింపులు సరైన రీతిలో లేవని ఆయన తెలిపారు. బడ్జెట్ లెక్కల ప్రకారం రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పాటు దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోయే అవకాశం ఉందని నూతి సత్యనారాయణ తెలిపారు. బడ్జెట్లో అంకెల గారడీ చేసి రూ.53 లక్షల కోట్లు చూపారు తప్ప ఆదాయ మార్గాలను చూపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేవలం అప్పుల వసూళ్లు, ద్రవ్య లోటు బడ్జెట్ పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. 27శాతం అప్పులు వడ్డీలకే సరిపోతుందని దీనితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎలా చేపడతారని నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు,అంకెల్లో చూపడానికి తప్ప ఇది ఆచరణ సాధ్యమయ్యే బడ్జెట్ కాదన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల ప్రస్థావనే లేదని ఇప్పటికే లేబర్ కోడ్ తో స్వేచ్ఛను హరించిన ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమాన్ని కార్మికులకు దూరం చేసిందని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతే దేశ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికర -పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్షను ప్రదర్శించారని ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదని ఆయన తెలిపారు. కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదని ఆయన తెలిపారు.

# కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**







ఖమ్మంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూరపాటి మల్టీ స్పెషాలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరపాటి ప్రదీప్ కుమార్ వైద్య రంగంలో అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటు ధరలో అందిస్తున్న ఘనత కూరపాటికే దక్కుతుందన్నారు. కూరపాటి చిల్డ్రన్ హాస్పిటల్ పేరుతో జిల్లా ప్రజలందరికీ సుపరిచితమైన ప్రదీప్, వైద్యరంగమే కాకుండా, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమన్నారు. తలసీమియా పిల్లలకు ఉచిత వైద్యంతోపాటు, రక్తం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ప్రదీప్ కుమార్ తండ్రి కూరపాటి వెంకటేశ్వర్లు తనకు ఎంతో కాలం నుండి సుపరిచితులని, రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ రాణిస్తూ తనదైన ముద్ర వేశారని అన్నారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ ప్రదీప్ కుమార్ ఖమ్మం జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ హాస్పిటల్ ద్వారా జిల్లా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మిక్కిలి నేని నరేందర్, కాంగ్రెస్ నాయకులు ముక్తార్, ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, చింతనిప్పు కృష్ణచైతన్య, ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం మహోత్సవం

## వచ్చిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 1ఊసింగరేణి మండలం అప్పాయి గూడెం పంచాయతీలో భీక్యాతండా గ్రామంలో శ్రీ లక్ష్మితిరుపతమ్మతల్లి ఆలయంలో ఆదివారం కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. లక్ష్మితిరుపతమ్మతల్లి, గోపయ్య స్వాములకు కళ్యాణం జరిపించారు. అనంతరం తిరుపతమ్మ మాలధారులకు ఇరుముడికార్యక్రమాన్ని నిర్వహించారు .అమ్మవారి కళ్యాణోత్సవానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ హాజరైనారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ధర్మకర్త అజ్మీర కష్ణ మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు.ఈకార్యక్రమంలో అప్పాయిగూడెం, గుంపెల్లగూడెం సర్పంచ్లు దండు ప్రవీణ్,గుగులోత్ కష్ణవేనివీరునాయక్, ఉపసర్పంచ్లు లాలు, గ్రామపెద్దలు అజ్మీర వీరన్న ,వాంకుడోత్ విజయ్,జర్పుల ప్రసాద్, గుగులోత్ హారు పాల్గొన్నారు.



# సింగరేణి గ్రామంలో బీఆరఎస్ రాస్తారోకో..

## -కేసీఆర్పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుపై నిరసన..



**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 1ఊప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలకు తెగించి ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం బీఆరఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి కారేపల్లి క్రాస్ రోడ్లో రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకోతో కారేపల్లి క్రాస్ రోడ్లో మూడు వైపుల వాహనాలు భారీగా నిలిచాయి.రాస్తారోకో వద్దకు ఎస్సై బైరు గోపి వచ్చి బీఆరఎస్ నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు .ఈసందర్భంగా వైరా ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకిచ్చి హామీలు అమలు చేయాని కాంగ్రెస్,ప్రతిపక్షనాయకులపై కక్షసాధింపుకు పాల్పడుతుందన్నారు .రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ విఫలమైందని,రైతు భరోసా,రుణమాఫీ ఊసు ఎత్తటం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిన తరుణంలో ప్రజల దష్టిని మరలించే కుట్రలో భాగంగా కేసీఆర్ను సిట్ విచారణకు నోటీసులు జారీ చేసిందని ఆరోపించారు.మున్సిఫల్ ఎన్నికలలో దొడ్డిదారిన గెలవటానికి సీఎం రేవంత్రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం బీఆరఎస్ క్యాడర్ను భయభ్రంతులకు గురి చేస్తుందన్నారు.
కాంగ్రెస్కు ప్రజలు తగిన బుద్ధి చేప్పే సమయం అసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్,వాంకుడోత్ జగన్,కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్,నాయకులు తాతా వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్,జర్పుల హచ్చు,బానోత్ శంకర్,బానోత్ మోహన్, డొంకెన రవీందర్, మణికొండ నాగేశ్వరరావు,పాలిక వీరస్వామి,మాలోతు పడిత్యా,తాతా ఉపేందర్ గుగులోతు రవి,బట్టు శ్రీను,బానోతు రాంపండు,షేక్ కాజా, షేక్ సైజ్ జాన్,మంగ్య, పురం అంజయ్య,దొంతు దాస్,సురభి సాగర్,రేఖ ప్రసాద్,షేక్ పాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొణిజర్లలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ గర్జన

## ధర్ణలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ జాతి పిత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని సిట్ (గాxు) అధికారులు అక్రమంగా నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ మండలపార్టీ అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఆదివారం ధర్నా చేపట్టారు.ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కొణిజర్ల మండల కేంద్రంలో సుమారు 300 మంది కార్యకర్తలతో భారీ ధర్నా నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలతో పైచచిక ఆనందం తో వ్యవహరిస్తోందన్నారు.పోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం"పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులెత్తేశారనీ,తన అసమర్థత పాలనను కప్పిపుచ్చుకోవడానికి,ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ విచారణ అంటు కేసీఆర్ పై అక్రమ కేసులు బనాయించి నోటీసులతో కక్ష సాధింపు రాజకీయాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. గుర్తుంచుకో, అక్రమ నోటీసులతో అణిచివేయాలనుకోవడం నీ భ్రమ.నీ బెదిరింపులకు భయపడే వారు ఇక్కడ ఎవరు లేరనీ కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు,తెలంగాణ పితా,ఆత్మగౌరవంతో ఎవరికి తలొగ్గకుండా పరిపాలించిన మహాశక్తి మంతుడన్నారు.ఎడారి లాంటి తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా మార్చిన భగీరథుడు ఆయన జోలికొస్తే సహించబోమని ఎచ్చరించారు.ఈ భారీ ధర్నాలో మండల కార్యదర్శి జీడయ్య,రైతు సమన్వయ కమిటీ చైర్మన్ కిలారు మాధవరావు, దొడ్డపనేని రామారావు, బోడపోతుల బాబు, కిలారు కిరణ్, మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాబా, మాజీ సర్పంచ్ చల్ల మోహన్ రావు, వడ్లమూడి కృష్ణార్జున రావు, వెంకట రత్నం, వెంకటేశ్వర్లు,జర్పుల వెంకన్న, బాబులాలు, వీరన్న, విజయ్, చిరంజీవి, కాంపల్లి స్వప్న, సురేష్, రాయల నాగయ్య, మాజీ సర్పంచ్ చిలుకూరు నాగేంద్రమ్మ, ముత్యాల నాగేశ్వరరావు,గూగులోత్ చందు, ఉప సర్పంచ్ సొందు, ఎర్ర కృష్ణయ్య, బైరు వెంకటేశ్వర్లు, సురేష్, కోటపాటి వెంకటేశ్వర్లు, రాధ, లక్ష్మయ్య, గుండెబోయిన నరసింహ రావు, నసీర్, నితీష్, జానీ, పాషా, పాల్గొన్నారు.

# సిట్ విచారణ పేరుతో కెసిఆర్ ను పిలవడం సిగ్గుచేటు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**

చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన ప్రజా నేతపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడం పట్ల బిఆర్ఎస్ పార్టీ కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో నల్ల జెండాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆదివారం సిట్ విచారణకు పిలవడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలనలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు కెసిఆర్ ని టార్గెట్ చేసి, ఎలాంటి సంబంధం లేని కేసులో విచారించాలనే కుట్ర దుర్మార్గ పూరితమైనదని అన్నారు. అభిమాన నాయకులు కేసీఆర్ పై నిందారోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారని, కెసిఆర్ ను ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకుడిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ఆసిఫ్ పాషా,జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ జెడ్పిటిసి రామచంద్రనాయక్ సర్పంచులు బానోత్ బిక్షం నాయక్ , బానోత్ మహేష్,కొలిశెట్టి శ్రీనివాస్,సతీష్ ఉప సర్పంచులు జానయ్య, రామ్మూర్తి,జవాజీ లావణ్య, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్ ,కాసాని సైదులు,కుంభం రామ-కిరణ్ రెడ్డి జక్కుల



వెంకటేశ్వర్ల,మాజీ ఎంపిటిసిలు జర్పుల బాలాజీ నాయక్,ఉడుగుస్వాతి వెంకటేశ్వర్లు సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ గ్రామ శాఖ వడ్త్యా సైదులు, సంద్ర బజార్,లింగయ్య శీలం శంకర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,బొక్క వెంకట నరసింహారెడ్డి దొంగరి శ్రీనివాసరావు లక్ష్మారెడ్డి,గోపి రాము,రంజాన్ అద్దంకి ఉపేంద్ర చారి, నరసింహ నలగంటి నాగేశ్వరరావు ఆడేపు సతీష్ భారీ రమేష్,వీరస్వామి బుర్ర శీను లక్ష్మీ నారాయణ,చాంప్ల జగిత్యా నాయక్, సుధీర్,శ్రీను చోటి నాయక్ గోపి వడ్త్యా రాజేష్, బానోత్ వీరన్న ,సేటియా రవి,కుమార్ నాగేశ్వరరావు దాసరి వెంకన్న,బొల్లికొండ వెంకన్న దామళ్ల ఉపేందర్, మంద నాగులు వీరబాబు కార్యకర్తలు స్థానిక నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డు ప్రచారంలో దూసుకుపోతున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం నాగయ్య

**ఖమ్మం రురల్ సూర్య మేజర్ న్యూస్:---**



ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో 7 వార్డు నుంచి బీ ర్ స్ పార్టీ సిపిఐ పార్టీలు బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని గా బొల్లం నాగయ్య ప్రచారంలో దూసుకుపోతున్నారు ఎదులాపురం మున్సిపాలిటీ లోని 7వ వార్డులు మిత్రపక్షాల నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం ఆదివారం నిర్వహించారు ప్రచారంలో నాగయ్య మంచి స్పందన లభించింది. అనేక సంక్షేమ పథకాలను డ్రైనేజీ సిమెంట్ రోడ్లు మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించిన అనుభవంతో ఈ ఎన్నికల్లో 7వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. వార్డులో అందరికీ పరిచయమైన వ్యక్తిగా ప్రతి మనిషిని పేరు పెట్టి పిలిచి ఆప్యాయంగా పలకరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి బజారునందు మహిళలు ఆమె కు అండ దండగ ఉంటామని హామీ ఇస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాల నాగయ్య ను ఆశీర్వదించారు. ఈ ప్రచార కార్యక్రమంలో 7వ వార్డు ఇంచార్జ్ గా కర్లపూడి శ్రీను, గోపి, రోశయ్య, ఉపేందర్, వెంకటప్పయ్య, నిర్వహిస్తున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీ ర్ స్ నిరసన జ్వాల....గులాబీమయమైన ఏదులాపురం మున్సిపాలిటీ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**





కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని మాజీ ఎమ్మెల్యే కందల ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ విచారణకు నోటీసులు ఇవ్వడంపై ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌కు నోటీసులను నిరసిస్తూ ఏదులాపురం మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. బైక్ ర్యాలీ తీశారు. బీఆర్ఎస్ కార్యకర్తల బైక్ ర్యాలీతో ఎదులాపురం మున్సిపాలిటీ గులాబీమయమైంది. ఈ సందర్భంగా కందాల ఉపేందర్ రెడ్డి , తాత మధు, బెల్లం వేణు మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందని అన్నారు. పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్‌పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్‌ను సహించేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ జోలికొస్తే రేవంత్ రెడ్డిని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిస్క కృష్ణ, రెడ్యా నాయక్, గడ్డ వీరన్న, మోహన్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల హర్షం

## -సీ.ఎం,డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం త్రీ వీల్స్ మోటార్ వెహికిల్స్ అందించి ఆదుకున్నందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య హర్షం వ్యక్తం చేశారు. 28 డివిజన్ ప్రకాష్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య కి ధన్యవాదములు తెలుపుతూ ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 28 డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మి వెంకన్న పాల్గొని దివ్యంగుల హార్దిక అభివృద్ధి కొరకు కృషి చేస్తూ, గత ప్రభుత్వం 10 సంత్సరాలలో 64 కోట్లు ఖర్చులు చేస్తే, ఈ ప్రభుత్వం రెండు సంత్సరాలలో 100 కోట్లు ఖర్చు చేసి, శారీరక దివ్యాంగులకు, అంధులకు, బధిరులకు, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్ ఎ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యంగుల సెక్రెటరీ తాటికొండ రమేష్, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ ముస్తఫా ఉపాధ్యక్షులు భూపతి, ముదిగొండ అధ్యక్షులు నూకపోగు కోటి , జిల్లా నాయకులు షేక్ జానీ , ప్రకాష్ సాంబయ్య, సుధాకర్, రాజు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను గడప గడపకి తీసుకువెళ్లండి

- టికెట్లు రానివారు నిరాశ చెందవద్దు.
- ఎన్నికల తర్వాతనే చైర్మన్ పదవి ఖరార్.
- మంత్రి కొండ సురేఖ.





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఆదివారం స్థానిక సత్తుపల్లి పట్టణం లోని మాధురి ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల సన్నాహక సమావేశం కు సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికలు ఇంచార్జ్, రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ , రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్వే ల ప్రకారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించటం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ లో టిక్కెట్లు రాని వారు ఎవరు నిరుత్సాహ పడవద్దని, కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని, భవిష్యత్తులో వారికి మంచి గుర్తింపు పదవులు లభిస్తాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు, అర్హులు గల లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మున్సిపాలిటీలో ప్రతి గడపగడపకు తీసుకువెళ్లాలని సత్తుపల్లి పట్టణం నుండి నిలబడుతున్న 23 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మరియు కల్లూరు మున్సిపాలిటీ



నుండి నిలబడుతున్న 20 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయంతో, ప్రజలు ఆశీస్సులతో అందరూ గెలవాలని సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు,సలహాలు,దిశా నిర్దేశం చేశారు. సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ ఎన్నికల తర్వాత మాత్రమే చైర్మన్లను ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికలకు పోటీ చేసిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.